


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 03-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 176 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### అధికారంలోకి రాగానే

## ఏపీకి ప్రత్యేక హోదా

- కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల
- ప్రత్యేకంగా ఐదింటిపై దృష్టి
- కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



దిల్లీ: దేశంలో 2030 నాటికి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం లభించేలా మేనిఫెస్టోను రూపొందించామని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొత్త మార్గదర్శకంలో కాంగ్రెస్ పార్టీ విజన్‌ను ఆవిష్కరించామని చెప్పారు. ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశామని తెలిపారు. దీన్ని గదిలో కూర్చుని రూపొందించలేదని, ప్రజల మనసులో ఆలోచన ప్రతిబింబించేలా రూపకల్పన చేశామని చెప్పారు. ముఖ్యంగా ఐదు అంశాలపై దృష్టి సారించామని వివరించారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ప్రియాంక గాంధీ, కేంద్ర మాజీ మంత్రి చిదంబరం, రణ్‌దీప్ సుర్జేవాలా తదితరులు పాల్గొన్నారు.

**ఈ ఐదింటిపై దృష్టి..**

1. న్యాయ్ పథకం ద్వారా ఏడాదికి రూ.72వేలు చొప్పున పేదలకు అందిస్తాం. ఈ పథకం రెండు రకాలుగా పనిచేస్తుంది. మొదటగా ఇది పేదల జేబుల్లో డబ్బులు నింపుతుంది. రెండోది నోట్ల రద్దుతో దెబ్బతిన్న దేశ ఆర్థికపరిస్థితిని మెరుగుపరుస్తుంది.
2. ప్రస్తుతం ఖాళీ ఉన్న 22 లక్షల తరువాయి 2లో..



భువనేశ్వర్ : రాష్ట్రాన్ని త్వరితగతిన అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దామంటే ఒరిస్సా సీఎం నవీన్ పట్నాయక్ అందుకు

## అభివృద్ధికి సహకరించండి

### ఒరిస్సాలో బీజేడీ సహకరించడం లేదు
### ప్రధాని నరేంద్ర మోదీ

సహకరించడం లేదని ప్రధాని మోదీ ఆరోపించారు. ఒరిస్సా అభివృద్ధి కోసం కేంద్ర పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. ఒడిశాలో జరిగిన ప్రచార సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ.. అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని అయినా, తమ శక్తివంచన లేకుండా అభివృద్ధికి పాటుపడుతున్నామని మోదీ స్పష్టం చేశారు. 2014 లో గనుక ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఉంటే అన్ని రంగాల్లో ఒడిశాను అభివృద్ధి చేసి చూపించి ఉండేవారమని తెలిపారు. ఉత్తరప్రదేశ్, త్రిపురలోలాగా ఒడిశాలో కూడా బీజేపీని అధికారంలోకి తేవాలని అప్పుడు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బీజేపీ ఉంటే అభివృద్ధి మరింత సులువవుతుందని మోదీ పిలుపునిచ్చారు.

### కులలాకు, మతాలకు అతీతంగా పోరాడుతున్నాడు

## మన జగనన్న

- మీకు సేవ చేసే అవకాశాన్ని అవకాశం ఇవ్వండి
- రైతే రాజు కావాలంటే జగనన్న సీఎం కావాలి
- మాకు ఎవరితో పొత్తు అవసరం లేదు
- జగన్ సోదరి వైఎస్ షర్మిల



కృష్ణా జిల్లా : ఈ ఐదేళ్లలో ప్రత్యేక హోదా కోసం జగనన్న ఎన్నో పోరాటాలు చేశారు. కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీలో ధర్నాలు చేశారు. రాష్ట్రంలో రోజుల తరబడి నిరాహార దీక్షలు చేశారు. బంద్‌లు, రాస్తారోకోలు, ధర్నాలు, మానవహారాలు, కొవ్వొత్తుల ర్యాలీలు.. ఇలా ఈ ఐదేళ్లలో ఎన్నో కార్యక్రమాలు చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికై పాదయాత్ర చేశారు. ?ఇప్పుడు కులాలకు, మతాలకు అతీతంగా మీకు సేవా చేయాలని ఆశపడుతున్నారు. మీకు సేవచేసే అవకాశాన్ని రాజన్న బిడ్డ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇవ్వమని అడుగుతున్నాను. మళ్లీ రాజన్న రాజ్యం కావాలంటే జగనన్న రావాలి. రైతే రాజు కావాలంటే జగనన్న సీఎం కావాలి. గొప్ప మెజారిటీతో వైఎస్ జగన్‌ను గెలిపించండి అని వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సోదరి వైఎస్ షర్మిల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బస్సు యాత్ర నిర్వహిస్తున్న షర్మిల మంగళవారం కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం వీరంకిలాకులో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

**ఇలాంటి సీఎం అవసరమా?**

పామర్రు నియోజకవర్గ ప్రజలకు, ఇక్కడు చేరివచ్చిన ప్రతి అమ్మకు, ప్రతి అయ్యకు, ప్రతి చెల్లికి , ప్రతి అన్నకు మీ రాజన్న కూతురు, మీ జగనన్న చెల్లెలు మనస్ఫూర్తిగా నమస్కరించుకుంటోంది. రాజన్న రాజ్యం ఎలా ఉండేది? ప్రతి పేదవాడి అండగా, ప్రతి రైతుకు ధైర్యంగా కలిగించేలా, ప్రతి మహిళకు భరోసా కలిగించే ఉండేది. మన పర తేడా లేకుండా ప్రతి ఒక్క వర్గానికి మేలు చేసిన వ్యక్తి ఒక్క వైఎస్సార్ మాత్రమే. కానీ ఇప్పుడు ఉన్న తరువాయి 2లో..



### దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**మోదీ పాలనలో ప్రజలకు అనేక ఇబ్బందులు**
**ఏపీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి**

శ్రీకాకుళం: దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఏపీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి అన్నారు. మోదీకి ఊడిగం తరువాయి 2లో..

### యువతరం మార్పు కోరుకుంటోంది

**అందుకే జనసేనకు మద్దతుగా నిలుస్తున్నారు**
**విశాఖ డెయిరీని చంపేయాలని చంద్రబాబు చూస్తున్నారు**
**స్థానిక యువతలో ఉపాధికి తగ్గ నైపుణ్యాలు పెంచుతాం**
**ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు**
**యలమంచిలి సభలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్**



యలమంచిలి: పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో అడుగుపెట్టకూడదని తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు గాజువాక, భీమవరం నియోజకవర్గాల్లో రూ. 100 కోట్లు ఖర్చు తరువాయి 2లో..

## ప్రజలే నాకు శ్రీరామ రక్ష

- సామాజిక న్యాయమే నా ధ్యేయం
- ప్రచారానికి వచ్చిన సినీనటులందరూ వలసపక్షులే
- ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాది
- జగన్‌కు ఓటేస్తే జైలుకు.. జనసేనకు ఓటేస్తే అత్తారింటికే..
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



చిత్తూరు: వైకాపా అధ్యక్షుడు జగన్.. ఆయన పేరులోనే గన్ ఉందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఆయనకు ఎప్పుడూ నేరాలు, ఘోరాలేనని, ఎప్పుడేం కుట్రలు చేస్తారో తెలియని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రజలే తనకు శ్రీరామ రక్ష అన్నారు. ప్రజలే తనకు పోలీసు అధికారులుగా నిలవాలని పిలుపునిచ్చారు. కులంపేరుతో విమర్శలు చేయడంపై నిప్పులు చెరిగారు. ప్రకృతి వైపరీత్యాలతో రాష్ట్రం అల్లాడినప్పుడు కనబడని మోహన్‌బాబు, జయసుధ, అలీ లాంటి నటులు ఎన్నికల వేళ వలసపక్షుల్లా రాష్ట్రంపై వాలారని మండిపడ్డారు. కేసీఆర్‌కి భయపడి హైదరాబాద్ నుంచి వచ్చి ఏపీలో పెత్తనం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రధాని తరువాయి 2లో..






### ప్రమాదకరమైనది కాంగ్రెస్ మేనిఫెస్టో



న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కొన్ని ప్రమాదకర వాగ్దానాలు చోటు చేసుకున్నాయని కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత అరుణ్ జైట్లీ విమర్శించారు. ఇండియాను విడగొట్టే ఆలోచన మేనిఫెస్టోలో కనిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను రాహుల్ గాంధీ మంగళవారం విడుదల చేశారు. దీనిపై జైట్లీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 'దేశద్రోహం' తరువాయి 2లో..




# ఇగ్నో 32 వ స్నాతకోత్సవం

## ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి ఎమ్. వెంకయ్య నాయుడు
## గౌరవ అతిథిగా డా. దయానందమూర్తి

విశాఖపట్నంః ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) యొక్క 32వ స్నాతకోత్సవం బుధవారం ఏప్రిల్ జరుగనుంది. డిల్లీలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు విచ్చేసి విద్యార్థులను సంబోధించనున్నారు. ఈ కార్యక్రమానికి ఇగ్నో ఉప కులపతి ప్రో. నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రంలో జరిగే ప్రాంతీయ స్నాతకోత్సవానికి విశిష్ట అతిథిగా దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ కుల సచివులు డా. దయానంద మూర్తి సి.పి., పాల్గొని విద్యార్దులకు డిగ్రీ మరియు డిప్లొమో లను ప్రధానం చేసి విద్యార్ధులను ఉధేసించి ప్రసంగిస్తారు. ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డా. యస్. రాజా రావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. విశాఖపట్నశ్ ప్రాంతీయ కేంద్రం నుంచి 32వ స్నాతకోత్సవానికి 690 మంది ఉతీర్ణులై అర్హులు కాగా 65 మంది వ్యక్తిగతంగా ఈ ప్రాంతీయ స్నాతకోత్సవంలో పాల్గొని తమ డిగ్రీ మరియు డిప్లొమా లను అందుకోనున్నారు. విశాఖపట్నం ప్రాంతీయ స్నాతకోత్సవం రేసపువాని పాలెంలో గల డా. లంకపల్లి బుల్లయ్య కళాశాల ఆవరణలో ఉన్న బ్లాక్ 8 లో ఉన్న సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటల నుండి జరగనుంది.

# విజ్ఞాతతో ఓటువేయండి : ఎన్నికల నిఘూ సంస్థ విజ్ఞప్తి

విజయనగరం : ఓటు మక్కు వినియోగంపై విస్తృత ప్రచారంలో భాగంగా ఎన్నికల నిఘూవిభాగం వేదిక కరపత్రిన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, ఎం.హరిజవహర్‌లాల్ కలక్టరేట్‌లో విడుదల చేశారు. ప్రతి ఓటరు విజ్ఞతతో ఆలోచించి, విచక్షణతో ఓటువేయాలని, ఓటు మక్కు సంబంధించిన 1950 టోల్ ఫ్రీ నెండరుకు కాల్ చేయాలని కోరారు.

ఈ కార్య క్రమంలో వేదిక కన్వీనర్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, కో-కన్వీనర్ ఎం.సత్యనారాయణ, ఎం.కాంతారావు, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపండి - అన్నంరెడ్డి అధీప్‌రాజ్

## మొగలిపురం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన అధీప్‌రాజ్



సబ్బవరం : చంద్రబాబు అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపండి అని మొగలిపురం ఎన్నికల ప్రచార సభలో అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పేర్కొన్నారు. మండలంలోని మొగలిపురం గ్రామం నుండి అధీప్‌రాజ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ ఎన్నికల ప్రచారాన్ని వైసిపి నాయకులు బిసిసెల్ అధ్యక్షులు కొటాన రాము, జిల్లా అధికార ప్రతినిధి వనం అచ్చెంనాయుడు,తుంపాల అప్పారావు, సబ్బవరపు ముత్యాలనాయుడు కార్యకర్తలు వెంట రాగాఎన్నికల రథంపై తన ప్రచారాన్ని ప్రారంభించారు. మొగలిపురం నుండి మల్లునాయుడుపాలెం, గుల్లెపల్లి, బోధివలస, అయ్యన్నపాలెం, రావలమ్మపాలెం, అంతకాపల్లి, వరకు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధీప్‌రాజ్ మాట్లాడుతూ ప్రజలారా అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపండని పిలుపునిచ్చారు. చినబాబు,పెదబాబుల పాలన ఎంతోకాలం సాగదని రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఎవరికి దొరికిందివారు దోచుకోవడమే గాని ప్రజలకు చేసింది ఏమీలేదని, ఆయన ఆరోపించారు. డ్వాక్రా మహిళలకు ఋణమాఫీ చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. 5 సం,,లుఅధికారం చేపట్టినా ఇంత వరకు ఋణమాఫీ చేయలేదని, ఎన్నికలు వస్తున్న తరుణంలో అది చేస్తాం, ఇది చేస్తాం అని ఎన్నో కల్లబొల్లి మాటలతో నాటక మాడుతున్నారని యద్దేవ చేసారు. డ్వాక్రా వారికి 5 వేల రూపాయలు సెల్‌ఫోన్లు ఇస్తామని మహిళలను నమ్మించారని ఇంత వరకు ఇవ్వలేదని వాగ్ధానాలు అమలు చేయలేదని వారు వాగ్ధానాలు చేయడం ఎందుకని ప్రశ్నించారు.మన జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని అప్పుడే రాజన్న రాజ్యం వస్తుందన్నారు. ప్రజలకు నవరత్న పథకాల గురించి వివరించారు. మా ప్రభుత్వం అధికారంచేపట్టిన తరువాత సుఖ సంతోషాలతో ప్రజలంతా ఉంటారని హామీ ఇచ్చారు.సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో గొర్లె అచ్చెంనాయుడు, సాలాపు వెంకటేశ్వరరావు,మండల సముద్రం, ఉల్లి పెంటయ్య, వడ్డాది అప్పలనాయుడు, చినబాబురాజు,శరగడం రాము, శరగడం అప్పలనాయుడు, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి) టి.శేఖర్,బి కనకరాజు, ధనిమిరెడ్డి శ్రీను, కర్రి బాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితో రాష్ట్రం అభివృద్ధి

## - ఎమ్మెల్యే బండారు



సబ్బవరం : 2019 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే రాష్ట్రం సస్యశ్యామలం అని పెందుర్తి నియోజకవర్గం శాసనసభ టిడిపి అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని మొగలిపురంపైడినాయుడు అగ్రహారం, ఎరుకు నాయుడుపాలెం, అసకపల్లి, గణపతినగర్, గాలి భీమవరం, అజయ్‌నగర్, అమ్ములపాలెం, బలిజపాలెం, నారపాడు, నల్లరేగిలపాలెం, గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యేబండారు సత్యనారాయణమూర్తి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో మహిళలుహారతులు ఇచ్చి బ్రహ్మరధం పట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ పెందుర్తి శాసనసభ అభ్యర్థిగా నాకు, ఎంపి అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు సైకిల్‌గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.మరలా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి అని ప్రజలను కోరారు. వైసిపినాయకులు మాయమాటలు నమ్మి ఓటు వేస్తే రాష్ట్రం సర్వనాశనమౌతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎమ్ మహలక్ష్మినాయుడు,గండి దేముడు, తమరాన బంగారునాయుడు, గండి ముత్యాలనాయుడు, శరగడం శంకర్‌రావు, దొడ్డి ప్రకాష్, గవర అప్పారావు, రేషిపూడి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మేనిఫెస్టో విడుదల

## : లోక్‌సత్తా అభ్యర్ధి భీశెట్టి బాబ్జీ



విజయనగరం: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా లోక్‌సత్తా పనిచేస్తుందని ఆ లోచనలతోనే ప్రజా మేనిఫెస్టో విడుదల చేస్తున్నామని విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ లోక్‌సత్తా పార్టీ అభ్యర్ధి భీశెట్టి బాబ్జీ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూల్‌బాగ్ వద్ద 20 పడకల ఆసుపత్రి, అవినీతి లేని పాలన, పట్టణంలో మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ బూములు అవినీతి పరుల నుంచి తిరిగి తీసుకోవటం, పట్టణంలోపాల ఆసుపత్రిని పున: ప్రారంభించటం, రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గ సమస్యలపై మన గొంతు విన్పించటం, పేద కళాకారులకు, క్రీడాకారులకు ఫించన్లు మంజూరు చేయటం, యువతకు ఉపాధి అవకాశాలు పెంచటం ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

# “ ముగ్గురు మహనీయులు ” పుస్తకావిష్కరణ

విజయనగరం: తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు, ప్రముఖ రచయిత సము ద్రాల గురుప్రసాద్ రాసిన ముగ్గురు మహనీయులు అనే పుస్తకాన్ని కేంద్ర రైల్వేశాఖామాత్యులు పియూష్ గోయల్ ఆవిష్కరించారు. మంగళవారం ఉదయం తోటపాలెంలో భారతీయ జనతాపార్టీ ఏర్పాటు చేసిన మేథావుల సమావేశంలో పాల్గొని స్వామి వివేకానంద, హెడ్గేవార్, వాజ్‌పేయీ జీవిత విశేషాలపై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించి రచయితను అభినందించారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు, ఎమ్మెల్సీ రామమాధవ్, సినీ నటి కవిత, భాజపా నాయకులు పాకలపాటి సన్యాసిరాజు, బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, కుసుమంచి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అహంకారానికి బుద్ధి చెప్పాలి : కేంద్రమాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు



విజయనగరం : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి జగన్ అహంకారానికి బుద్ధి చెప్పాలని మాజీ కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని గాజులరేగ ప్రాంతంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిషలు శ్రమిస్తున్న చంద్రబాబును మోదీ, కేసీఆర్, జగన్‌లు కలసి తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కేవలం ఓటు ద్వారానే వీరికి బుద్ధిచెప్పగలమన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం మరోసారి మోదీకి తెలియజేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో ఈనెల 11న ఎన్నికల వరకు కష్టపడి పనిచేయాలన్నారు. రాష్ట్రం 16వేల కోట్ల లోటు బడ్జెట్‌తో విడిపోతే చంద్రబాబు రేయింబవళ్లు కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకువెళ్లారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటువేయడం ప్రతీ ఒక్క ఓటరు బాధ్యతగా భావించాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు సరిగ్గా ఉండాలన్నా, ప్రజల ఆస్తులకు రక్షణ ఉండాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలను ఓట్లు అడిగే హక్కు టిడిపికే ఉందని, ఐదేళ్లు కనిపించనివారందరూ ఈరోజు ఓట్లు అడగడానికి ప్రజలముందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు.

అసత్య ప్రచారంతో ప్రజలను మోసగించేవారు వస్తున్నారని, వారి ప్రలోభాలకు లోను కావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదితి గజపతిరాజు మాట్లాడుతూ పాలనాదక్షుడైన చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో పేదల సంక్షేమం సాధ్యమని అన్నారు. కేంద్రప్రభుత్వం అడుగడుగునా అడ్డుతగిలినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో తీసుకువెళ్లారన్నారు. ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీని మళ్లీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి పార్లమెంట్ సభ్యునిగా తన తండ్రి అశోక్‌గజపతిరాజును, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్ధించారు.

ఈ కార్యక్రమంలో సునీలా గజపతిరాజు, సునీతా లీలాప్రసాద్, విద్యావతిదేవి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా.శోభాస్వాతిరాణి, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, పార్టీ నాయకులు ఐవిపి రాజు, డా.వి.ఎస్.ప్రసాద్, బొద్దల నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, ఎస్‌ఎన్‌ఎం రాజు, కర్రోతు వెంకటనర్సింగరావు, కౌన్సిలర్లు గార సత్యనారాయణ, ఆల్తి రాధ, సోము స్రవంతి, పార్టీ నాయకులు మన్యాల కృష్ణ, ఆల్తి బంగారుబాబు, పత్తిగుళ్ల సూర్యకుమారి, నడిపేన రవి, పత్తిగుళ్ల సురేష్, గడి శ్రీను, చెన్నా రూపవాణి, మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, ముద్దాడ చంద్రశేఖర్, ఎస్‌కెఎం భాషా, సారిక వెంకటరమణ, మద్దాల ముత్యాల రావు, తోలాపి మోహన్, పెంటకోట సత్యనారాయణ, కుటుంబరావు, వారణాశి మల్లిబాబు, గోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదా

పోస్టులను భర్తీ చేస్తాం. పంచాయతీల్లో 10 లక్షల ఉద్యోగాలను పూరిస్తాం. కొత్తగా వ్యాపారం చేసుకునేవారికి తొలి మూడేళ్ల పాటు ఎలాంటి అనుమతులూ అవసరం లేకుండా చేస్తాం. గ్రామీణ ఉపాధి హామీని పటిష్ఠం చేస్తాం. ఇప్పుడున్న పని దినాలను 100 నుంచి 150కి పెంచుతాం.

3. రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్‌ను తీసుకొస్తాం. రుణాలు చెల్లించలేని రైతులపై పెట్టే కేసులను క్రిమినల్ కేసులుగా పరిగణించం.

4. విద్యపై జీడీపీలో 6 శాతం ఖర్చు చేస్తాం. 5. జాతీయ, అంతర్గత భద్రతకు పెద్దపీట వేస్తాం.

మరిన్ని అంశాలు..

అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదా.. అధికారంలోకి రాగానే రఫేల్ ఒప్పందం మీద విచారణ.. వివిధ బ్యాంకుల్లో రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారిపై సమగ్ర విచారణ

## కులలాకు, మతాలకు అతీతంగా పోరాడుతున్నాడు మన జగనన్న

ముఖ్యమంత్రి ఎలా ఉన్నారు? ఒక ముఖ్యమంత్రి ఎలా ద్రోహం చేయకూడదో ఈ ఐదేళ్లలో చంద్రబాబు మనకు చూపించారు. రైతు రుణమాఫీ అంటూ చేసిన మొదటి సంతకానికే దిక్కులేదు. డ్వాక్రామహిళలకు రుణమాఫీ చేస్తానన్నారు. అమరావతిలో ఒక్క పర్మినెంట్ బిల్డింగ్ ఇయినా కట్టారా? కేంద్ర ప్రభుత్వం 2500 కోట్ల రూపాయలు ఇస్తే ఒక్క బిల్డింగ్ కట్టలేదు. అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు పెట్టిస్తాడట. అమరావతి ఒక్క పర్మినెంట్ బిల్డింగ్ కట్టలేదు కానీ ఇంకో ఐదేళ్లు ఇస్తే అమెరికా చేస్తారాట. నమ్ముతారా?

రోషం అంటే అది..

చంద్రబాబు ఈ మధ్య పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. పౌరుషం అట ,రోషం అట. కేసీఆర్‌తో పొత్తు పెట్టుకుంటున్నామని ఆరోపిస్తున్నారు. ఓదార్పు యాత్ర కోసం కాంగ్రెస్‌ను నుంచి సింగిల్‌గా బయటకు వచ్చారు వైఎస్ జగన్. అదీ రోషం అంటే. మాకు ఎవరితో పొత్తు అవసరం లేదు. సింహం సింగిల్ గానే వస్తుంది. చంద్రబాబు పొత్తులు లేని ఎన్నికలు చేయలేదు. ఎన్నికలకు ముందు బీజేపీతో పొత్తు.. ఇప్పుడు కాంగ్రెస్‌తో పొత్తు.. రోజుకో మాట పూటకో వేషం వేస్తున్న బాబును చూసి ఊసరవెల్లి కూడా పారిపోతుంది. హరికృష్ణ మృతదేహాన్ని పక్కన పెట్టుకొని పొత్తుకోసం ప్రయత్నించారు. పొత్తు పెట్టుకోవాలని చూసింది చంద్రబాబు అయితే ఇప్పుడు మాతో పొత్తు అంటున్నాడు అని వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సోదరి వైఎస్ షర్మిల అన్నారు.

## ప్రజలే నాకు శ్రీరామ రక్ష

నరేంద్ర మోదీని ఉగ్రవాదిగా అభివర్ణించారు. గోద్రా అల్లర్లలో 2వేల మంది మృతికి మోదీనే కారకుడని ఆరోపించారు. పదవిలోకి రాగానే కొమ్ములు వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మోదీని దిల్లీ నుంచి గుజరాత్‌కు పంపించేవరకు వదిలిపెట్టబోనన్నారు. రాష్ట్రంలో దుర్మార్గుల ఆటలు వైకాపా అధ్యక్షుడు జగన్‌కు మోదీ, కేసీఆర్ నుంచి డబ్బులు వస్తున్నాయని చంద్రబాబు ఆరోపించారు. జగన్‌కు ఓటేస్తే జైలుకు.. జనసేనకు ఓటేస్తే అత్తారింటికే పోతారని ఎద్దేవా చేశారు. తనను నమ్ముకుంటే భవిష్యత్ బ్రహ్మాండంగా తీర్చే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఒక్కసారి గెలిపించాలని జగన్ ప్రజలను కోరుతున్నారని.. ఒక్కసారి అని తినే తిండిలో విషం కలుపుకొంటామా? ఒక్కసారి అని కొండ పైకెక్కి లోయలో దూకుతామా? అని ప్రశ్నించారు. భావితరాల భవిష్యత్తుకు సంబంధించిన ఈ ఎన్నికల్లో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

చేసే పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. టెక్కలిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రఘువీరా రెడ్డి ప్రసంగించారు. రాహుల్ ప్రధాన మంత్రి అయిన వెంటనే ప్రత్యేక హోదా ఫైల్ పైనే తొలి సంతకం చేస్తారని చెప్పారు. మోదీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీజేపీ పాలనకు చరమగీతం పాడాల్సిందేనని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని రఘువీరారెడ్డి ప్రజలను కోరారు.

## ప్రమాదకరమైనది కాంగ్రెస్ మేనిఫెస్టో

చట్టాన్ని ఎత్తివేయాలని వారు (కాంగ్రెస్) చెబుతున్నారని, ఇందుకు సిద్ధమవుతున్న పార్టీకి ఒక్క ఓటు కూడా పొందే అర్హత లేదని ఘాటుగా విమర్శించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన కొన్ని హామీలు ప్రమాదకరమైనమని, అయితే దేశ ప్రజలు ఆయన నమ్మే పరిస్థితిలో లేరని జైట్లీ పేర్కొన్నారు. 'టుక్డే టుక్డే గ్యాంగ్'లోని కాంగ్రెస్ అధ్యక్షుడి మిత్రులు ఈ మేనిఫెస్టోకు డ్రాఫ్టింగ్ చేసినట్టుందని ఎద్దేవా చేశారు. ఇండియాను విడదేసే ఆలోచనలు మేనిఫెస్టోలో కనిపిస్తున్నాయన్నారు. ఉగ్రవాదంపై పోరు 26/11తో ప్రారంభం కాలేదని, ఇండియాను విడగొట్టాలని చూస్తున్న శక్తులు చాలాకాలంగా దేశంలో చురుకుగా పనిచేస్తున్నాయని జైట్లీ అన్నారు. '70 ఏళ్ల పాటు సాగించిన తప్పిదాలే ఇవాళ కశ్మీర్ పరిస్థితికి కారణం. చట్టబద్ధ పాలనను మేము ఎగుతారు? అర్థంలేని హామీలివి' అని జీఎస్‌టీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీని ఆయన కొట్టిపారేశారు.

## యువతరం మార్పు కోరుకుంటోంది

చేస్తున్నాయి. వాళ్లు ఎన్ని వందల కోట్లు కుమ్మరించినా నేను అసెంబ్లీలో అడుగుపెట్టి, అవినీతిపరుల తాటతీయటం ఖాయమని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సవాల్ చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కొత్త తరం రాబోతుందని, మార్పు తథ్యమని అన్నారు. జనసేన ఎన్నికల శంఖారావంలో భాగంగా మంగళవారం విశాఖపట్నం జిల్లా యలమంచిలిలో బహిరంగసభ ఏర్పాటు చేశారు. సభకి హాజరైన జనసైనికులు, కార్యకర్తలను ఉద్దేశించి శ్రీ పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ... బీజనసేన పోరాటయాత్ర సమయంలో యలమంచిలి ప్రజలు పడుతున్న కష్టాలు చూశాను. అచ్యుతాపురం సెజ్ వల్ల 10వేల కుటుంబాలు నిర్వాసితులయ్యారు. ఉద్యోగం, పాడి గేదె ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది 12 ఏళ్లు అవుతున్న ఇప్పటికీ హామీలు అమలు చేయలేదు. అలాగే పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు చివరి మూడు నెలలు నిరుద్యోగ భ ృతి అని రూ. 2,500 ముఖాన కొడితే వాళ్లే ఓటు వేస్తారు. మరల ఐదేళ్లు దోచుకోవచ్చని అనుకుంటున్నారు. జనసేన మాత్రమే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని చిత్తశుద్ధితో పని చేస్తుంది.

పరిశ్రమల్లో స్థానికులకే పెద్దపీట వేయిస్తాం

సెజ్‌లు ఆర్థిక ప్రగతికి ఉపయోగపడాలి. మన భూములు తీసుకుని ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పి స్థానికులకు ఉద్యోగాలు కల్పించకపోతే అశాంతి చెలరేగి ప్రమాదకరమైన పరిస్థితి వస్తుంది. కుల, ప్రాంతీయ ఘర్షణలు చెలరేగుతాయి. తెలంగాణలో కూడా ఇలానే చేస్తే మనల్ని తరిమేశారు. జనసేన పార్టీ అధికారంలోకి రాగానే.. పరిశ్రమల్లో స్థానికతకు పెద్దపీట వేస్తుంది. నిరుద్యోగ యువతకు సెజ్ లలో పరిశ్రమలు పెట్టకముందే నైపుణ్యాలు అభివ ృద్ధి చేసి, పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు బీచ్ ఫెస్టివల్ పేరుతో వందల కోట్లు ఖర్చు చేస్తారు. విజయ డెయిరీని చంపేసినట్లు విశాఖ డెయిరీని కూడా చంపేయాలని చూస్తున్నారు. దాని ఆస్తులు ఆక్రమించుకోవాలని చూస్తున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలుపోతే యువతలో అశాంతి రగిలి విపత్తుకు దారి తీస్తుంది. యువతరం మార్పు కోరుకుంటుంది. అందుకే వేలాది మంది రోడ్లపైకి వచ్చి జనసేనకు మద్దతుగా నిలుస్తున్నారు. రాయలసీమలో మాదిరి యలమంచిలిలో కూడా 60:40 పర్సంటేజ్ నడుస్తుంది. అధికార, ప్రతిపక్ష నేతలు కుమ్మక్కై వాటాలు పంచుకుంటున్నారు. కాంట్రాక్టులు, క్వారీల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు 60 శాతం, ప్రతిపక్షానికి చెందిన నాయకులు 40 శాతం వాటాలు తీసుకుంటున్నారు. జనసేన పార్టీ లేకపోతే ఈ దోపిడి నిరంతరం కొనసాగుతునే ఉంటుంది. స్థానిక తెలుగుదేశం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు రాజకీయాలను వ్యక్తిగతంగా ఎదగటానికి ఉపయోగించుకున్నారు తప్ప నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడే పనులు ఒక్కటి కూడా చేయలేదు. నిలదీయాల్సిన ప్రతిపక్ష నేత దీనిపై మాట్లాడరు. తిత్లీ తుపాన్ వచ్చి శ్రీకాకుళం ప్రజలు నలిగిపోతే .. విజయనగరంలో తాపీగా పాదయాత్ర చేసుకున్నారాయన. జనసేన అభ్యర్ధి సుందరపు విజయ్ కుమార్ మాత్రం నియోజకవర్గ సమస్యలపై మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. రెండు పార్టీల నాయకుల అవినీతిని ఎండగట్టాలంటే విజయ్ కుమార్ ను గెలిపించాలి. అనకాపల్లి ఎంపీ గా చేసిన అవంతి శ్రీనివాస్ లోకసభ లోకి వెళ్లి నిద్ర పోతారు. ఇలాంటి వాళ్ళనా మనం ఎన్నుకునేది.

పుట్టగానే ఎవరూ పెద్ద నాయకులైపోరు

60 ఏళ్ల నిండిన ప్రతి రైతుకు రూ. 5 వేలు పింఛన్ వచ్చేలా రైతు పెన్షన్ పథకంపై తొలి సంతకం పెడతాను. అలాగే రూ. 8వేలు సాగు సాయం అందిస్తాం. కుటుంబ సభ్యుల సంఖ్య ఆధారంగా, ఆదాయంతో సంబంధం లేకుండా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ అందించే పథకం మీద రెండో సంతకం చేస్తాం. ఏడాదికి ఆరు నుంచి పది సిలిండర్లు ఉచితంగా జనసేన ప్రభుత్వం అందచేస్తుంది. తదుపరి సంతకం రేషన్ బియ్యం, పనికిరాని పామాయిల్‌తో ఇబ్బందులు పడుతున్న మీ కోసం రేషన్‌కి బదులు రూ. 2500 నుంచి రూ. 3500 వందలు మహిళల ఖాతాలకి జమ చేసే పథకంపై పెడతాను. ఆడ బిడ్డ ప్రతి ఇంటికి మహాలక్ష్మి అంటాం. జనసేన పార్టీలో పెద్ద నాయకులు లేరు అంటారు. పుట్టగానే ఎవరు పెద్ద నాయకులు అయిపోరు. స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్టీల్ యార్డులో స్క్రాపు అమ్ముకునే వారు. ఆయన ఎమ్మెల్యే కాలేదా..? రెండేళ్లు జైల్లో ఉన్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలనుకుంటే మా అభ్యర్ధి సుందరపు విజయ్ కుమార్ ఎమ్మెల్యే అవ్వకూడదా..?. జనసేన పార్టీ మార్పు కోసం వచ్చింది. ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వేసి అనకాపల్లి లోక్ సభ అభ్యర్ధి చింతాల పార్థసారథి, యలమంచిలీ అసెంబ్లీ అభ్యర్ధి సుందరపు విజయ్ కుమార్ , పాయకరావుపేట అసెంబ్లీ అభ్యర్ధి నక్కా రాజబాబుగారిని అఖండ మెజార్టీతో గెలిపించాలరారు.

# యూటర్న్ బాబుకు కుటుంబ అభివృద్దే ముఖ్యం

### కేంద్రమంత్రి పియూష్ గోయల్




డాబా గార్డెన్స్: చంద్రబాబునాయుడుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కన్నా తన కుటుంబ సభ్యుల, కుటుంబానికి చెందిన సంస్థల అభివృద్దే ముఖ్యమని భారతీయ జనతా పార్టీ నేత కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలో ఓ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అన్ని విషయాలను ఇంతకు మునుపే వివరించామని అన్నారు.

చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీ కే మొగ్గు చూపి ప్రస్తుతం యూటర్న్ తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్యాకేజీ ద్వారా రాష్ట్రానికి 70 వేల కోట్ల రూపాయలు తో పాటు ఇతర రాయితీలతో కూడిన ప్రత్యేక అవకాశం కల్పిస్తామని మోడీ చెప్పారన్నారు. సీఎం చంద్రబాబు ఒప్పుకున్నారని ప్రస్తుతం బీజేపీ పై ఎదురు దాడి చేయడం హాస్యాస్పదమన్నారు. చంద్రబాబు పాలన అవినీతిమయం గా మారిందని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ సీఎం చంద్రబాబుకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకొని దేశ రాజకీయాలను అపహాస్యం చేశారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని విధాలుగా ఆదుకోవడానికి నరేంద్ర మోడీ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉన్నదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోభివృద్ధికి బిజెపి శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని పేర్కొన్నారు. చంద్రబాబుకు చెందిన హెరిటేజ్ అభివృద్ధి, తన కుమారుడు లోకేష్ బావబామ్మర్దుల పదవుల పంపకాలే లక్ష్యంగా పాలన సాగించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కేంద్రం విడుదల చేసిన నిధులు, అంశాలపై చర్చకు చంద్రబాబు సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు. పోలవరానికి జాతీయ ప్రాజెక్టు లకు ఎంతో నిధులను ఇచ్చినప్పటికీ చంద్రబాబు లేదని చెప్పడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. విభజన హామీల లో పొందుపరిచిన అన్ని అంశాలను భారతీయ జనతా పార్టీ వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేకూరుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు విష్ణు కుమార్ రాజు, పురందరేశ్వరి, హరిబాబు, మాధవ్, నాగేంద్ర, పులుసు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ గల అభ్యర్థులనే ఎన్నుకోవాలి




డాబాగార్డెన్స్: ఈనెల 11న జరగబోయే పార్లమెంటు, అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు తరపున మరియు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీకి నిలబడుతున్న వారి చరిత్రను ముందుగా తెలుసుకొని నియోజకవర్గ సమస్యలపై అవగాహన కలిగి ఉండి ఆ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసే వారికే పవిత్రమైన ఓటును వేయాలంటూ జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు మంత్రి శ్యాంప్రసాద్, బెగ్గింగ్ హాండ్స్ ఏబోలిషన్ ఇన్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు .మంగళవారం రామనగర్ మానవ హక్కుల కార్యాలయం లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ప్రెస్ మీట్ ను నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ దేశ రాష్ట్ర భవిష్యత్తుకై చక్కటి వ్యక్తిత్వం ఉన్న నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తులను ఎన్నుకొని ప్రజాశ్రేయస్సుకు దోహదపడాలన్నారు. ఈ సమావేశంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జీవన్, పీటర్ శ్యాం, రాహుల్, పృథ్వి, నరసింహం తదితరులు పాల్గొన్నారు

# వైఎస్సార్సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### మాల మహాసభ అధ్యక్షుడు వెంకటరావు



డాబా గార్డెన్స్: ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉన్న వైయస్ఆర్సిపి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి జగన్మోహన్రెడ్డిని సీఎంగా చేయాలంటూ మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు పిలుపునిచ్చారు. మంగళవారం విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో మాల మహాసభ, మాలమహానాడు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లో మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ దళిత గిరిజన వ్యతిరేకి చంద్రబాబును ఓడించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాపులు, బిసి కులాల మధ్య బోయ, ఎస్టి కులాల మధ్య మాల, మాదిగల మధ్య చిచ్చు రేపుతున్న చంద్రబాబును ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దళిత నేత ముంజేటి హనుమంత రావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ లను మాయం చేసి ఇతర శాఖలకు తరలించడం చంద్రబాబుకే చెల్లిందని దుయ్యబట్టారు. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్, అంబేద్కర్ ఓవర్సీస్ నిధులు, ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం తదితర అంశాల్లో చంద్రబాబు ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేశారన్నారు. ఈ ఎన్నికల్లో జగన్ ను ముఖ్యమంత్రిగా చేయాలని నేతలు మాటూరి చిన్న రావు, ఆర్. వి .రమణ, రామారావు, శ్రీనివాసరావు, వెంకటరమణ తదితరులు పిలుపునిచ్చారు.

# ఇంజనీరింగ్ పరీక్షల పరిశీలన



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూలో జరుగుతున్న ఇంజనీరింగ్ పరీక్ష కేంద్రాలను వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మంగళవారం ఉదయం తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న విధానం, పరీక్ష కేంద్రాలను స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# పేదలకోసం పని చేస్తాను

### ఐదేళ్లు మీకోసం కష్టపడ్డాను .. ఆశీస్సులు అందించండి
### 15వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వాసుపల్లికి హారతులు
### ఘన స్వాగతం పలికిన మహిళలు



విశాఖపట్నం: పేదలకోసం పని చేస్తానని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఉద్ఘాటించారు. విశాఖ దక్షిణం, 15వ వార్డు శ్రీనగర్, వినాయక నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక మహిళలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. హారతులుపట్టి సాధరంగా ఆహ్వానించారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజలను కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఐదేళ్లు మీ కోసం కష్టపడి పని చేశానని, ఇప్పుడు మీరేనాకు ఆశీస్సులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా ఏసీ రూంలకు అంకితం అయిపోలేదన్నారు. ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజాదర్బార్లు నిర్వహిస్తూ అన్నీ సమయాల్లోనూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం ఏనాడూ అలసత్వం ప్రదర్శించదలేదన్నారు. సమస్యల పరిష్కారంలో ఎంతగానో శ్రమించానన్నారు. సిఎం చంద్ర బాబు నాయుడు ప్రజల సంక్షేమం కోసం ఎంతగానో శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. నిరుపేదలకు సొంత గూడు అందించడం కోసం లక్షల సంఖ్యలో గృహాలు నిర్మిస్తున్నారన్నారు. వాయిదాలు కూడా ఆయనే కడతారని, ప్రజలెవరూ వాయిదాల కోసం ఆందోళన చెందవద్దని భరోషా ఇచ్చారు. రూ.200నుంచి రూ.2 వేలకు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆడపడుచులకు పసుపు కుంకుమ కింద రూ.10వేలు అందజేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తొన్నసిఎం చంద్రబాబుకు మరోమారుపట్టం కట్టాలని కోరారు. దక్షిణంలోని నిరుపేదలకోసం ముదపాక, ఎస్ఆర్ నగర్లో ఇల్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇళ్ల శరవేగంగా పూర్తి చేడయం జరగుతుందన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ గృహాలు అందిస్తామని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని భరోషా ఇచ్చారు. అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీశివప్రసాద్, వీరారావు బుజ్జి, వాసుపల్లి రాజశేఖర్, రాజు, జప్పుల్లా, చింతకాయల వాసు, గుంపిన అప్పలరాజు, కోటంశెట్టి కోటేశ్వరరావు, వాసవీ, నున్ననాగేంధ్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జి సూరిబాబుకు వర్సిటీ డాక్టరేట్



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏ.యూ.న్యాయ కళాశాల పరిశోధక విద్యార్థి మజ్జి సూరిబాబుకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. మంగళవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో సూరిబాబుకు ఉత్తర్వులను అందజేసి అభినందించారు. న్యాయ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, సీనియర్ ఆచార్యులు డి.సూర్య ప్రకాశ రావు పర్యవేక్షణలో 'బెయిల్ పొందే హక్కును నిరాకరించడం మానవ హక్కుల ఉల్లంఘన' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. బెయిలు పొందే హక్కు మనిషి ప్రాథమిక హక్కుల్లో అంతర్భాగంగా సూరిబాబు పేర్కొన్నారు. పేదరికం వలన న్యాయసహాయం పొందడంలో విఫలం చెందడం వలన ఎందరో అమాయకులు తమ మానవ హక్కులు కోల్పోయి జైళ్లలో మగ్గుతున్నారని తన పరిశోధనలో పేర్కొన్నారు. బెయిల్ పొందడంలో స్త్రీలు పడుతున్న ఇబ్బందులను కూడా సూరిబాబు తన పరిశోధనలో పేర్కొన్నారు.

బెయిలు హక్కులపై చేసిన ఈ పరిశోధనలు న్యాయనిపుణులకు, న్యాయవాదులకు, న్యాయమూర్తులకు, న్యాయశాస్త్ర విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# అవినీతి రహితపాలన బిజెపితోనే సాధ్యం

- అభివృద్ధిభారతావని సాకారం అవుతోంది
- బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి



మురళీనగర్ : అభివృద్ధి భారతావనిని సాకారం చేసే దిశగా భారతీయ జనతాపార్టీ నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం కృషిచేస్తోందని బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. మంగళవారం ఉదయం ఆమె తన ప్రచారాన్ని ఉత్తర నియోజకవర్గంలో ప్రారంభించారు. ఉదయం మద్దిలపాలెం నుంచి పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజుతో కలసి తన ప్రచారం జరిపారు. అవినీతి రహిత పాలనను అందించడం బిజెపికే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటువేసి తనను గెలిపించాలని కోరారు.

విశాఖకకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను, కేంద్ర ప్రభుత్వ సంస్థలను మంజూరు చేసిందని గుర్తుచేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మహిళలకోసం సుకన్యపథకం, జన్ ధన్ యోజన, అందరికీ ఇళ్లు పథకం, అంత్యోదయ పథకం వంటివి మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.

ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు, బిజెపి అసెంబ్లీ అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ నియోజకవరర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా అవినీతికి తావులేని పరిపాలన ఉత్తర నియోజకవర్గంలో జరిగిందన్నారు. నిజాయితీ, సమర్ధనాయకత్వాన్ని ప్రజలు గుర్తించి కలమం గుర్తుపై ఓటువేసి గెలిపిచాలని కోరారు.

రోడ్‌షోలో ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి, కె.పావని, డాక్టర్ సురేస్ సోమయాజుల, ఎం.పరసు రామరాజు, ధానేష్, శంకర్ రావు, రాజ్ భహదూర్ శివాజి, వార్డు అద్యక్షులు, పెద్దసంఖ్యలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ పూర్తి చేసిన వారికి ప్రత్యేక కోర్సులు

సాగర్‌నగర్: ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఒక్క ఇంజనీరింగులోనే కాక ఇతరత్రా విద్యా అవకాశాలను కల్పిస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వివిధ కోర్సులను అందిస్తోంది. ఇంటర్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం విశ్వవిద్యాలయం అందిస్తున్న కోర్సుల వివరాలను అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు.

***ఇంటర్ తరువాత న్యాయవిద్యా కోర్సులు:***

న్యాయవాద వృత్తిలో ప్రవేశించాలనే వారికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం స్కూల్ ఆఫ్ లా ఐదేళ్ల న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశాలను కల్పిస్తోంది. ఆర్ట్స్ మరియు కామర్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారికి సహితం న్యాయ విద్యను అభ్యసించేందుకు అవకాశం లభిస్తోంది. ముఖ్యంగా న్యాయవాద వృత్తిని స్వీకరించాలనుకునే వారికి ఇంటర్ ప్రధాన అర్హతగా స్కూల్ ఆఫ్ లా ద్వారా ఐదేళ్ల బిబిఏ, ఎల్ఎల్‌బి మరియు బిఏ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2019 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు.

***ఇంటర్ తరువాత బిబిఏ, బికామ్ కోర్సులు***

అలాగే ఇంటర్ తరువాత కామర్స్ మరియు మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశానికి ఆసక్తి చూపే వారి కోసం అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఏ), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మేనేజ్‌మెంట్ అకౌంటింగ్), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిజినెస్ అనలటిక్స్) కోర్సులకు ఐదేళ్ల ఎంబిఏ కోర్సుకు (ఇంటిగ్రేటెడ్), బికామ్ (ఆనర్స్) కోర్సుకు 2019 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు.

***సివిల్ సర్వీస్ శిక్షణతో బిఏ కోర్సు:***

వీటితో పాటు సివిల్ సర్వీస్ లక్ష్యంగా ఎంచుకునే విద్యార్థులకు బిఏ సోషల్ సైన్స్ కోర్సును గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా నిర్వహిస్తున్నారు. సివిల్ సర్వీస్ తో పాటు వివిద పోటీ పరీక్షలకు సన్నధం అయ్యే విధంగా బిఏ విద్యార్థులకు మార్గదర్శకం చేస్తున్నారు.

***బైపిసి,ఎంపిసి విద్యార్థులకు బిఎస్సీ, బిసిఏ, బిఇఎమ్ కోర్సులు:***

ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఏ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, బిఎస్సీలో బయోకెమిస్ట్రి, మైక్రోబయాలజీ, బయోఇన్ఫర్మేటిక్స్, బయోటెక్నాలజీ,ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్, పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నారు.

ఈ కోర్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం గీతం వెబ్‌సైట్ ఞఞఞ.ప్ర్ఱుఎ.వంబ ను పరిశీలించాల్సిందిగా సూచించారు.ఈ కోర్సులలో ప్రవేశం పొందగోరే వారు అడ్మిషన్ల కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు.

# ప్రజా సంక్షేమమే చంద్రబాబు ఆశయం

గొలుగొండ: ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని సిబిఎన్ ఆర్మీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి) అన్నారు. మంగళవారం గొలుగొండ మండలం కొత్తయల్లవరం గ్రామంలో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి టీడీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంక్షేమం కావాలా..? సంక్షోభం కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఐదేళ్లలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువైనట్లు తెలిపారు. మరోసారి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని అయ్యన్న నాయకత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. పక్కా గృహాలు, పింఛన్లు, రుణమాఫీ, పసుపు కుంకుమ పెళ్లి కానుక, చంద్రన్న భీమా, అన్న క్యాంటీన్, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, హౌసింగ్ స్కీమ్ గురించి, ఆదరణ గురించి , ఎన్టీఆర్ బేబీ కిట్స్ గురించి ఇలా ఎన్నో పథకాల అమలు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. .చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రి చేస్తే వచ్చే ఐదేళ్లలో పసుపు కుంకుమ మళ్లీ ఇస్తారని, మహిళల సంక్షేమమే చంద్రబాబు ఆశయమన్నారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎంపి అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్, సిబిఎన్ ఆర్మీ సభ్యులు పాల్గొన్నారు.

# సకాలంలో పోలింగ్ ఏర్పాట్లు సిద్ధం చేయాలి



నర్సీపట్నం: నిర్దేశించిన సమయానికే పోలింగ్ మొదలయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని నర్సీపట్నం నియోజకవర్గంలో సెక్టోరల్ అధికారులను రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఆర్.గోవిందరావు ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11 వ తేదీన నిర్వహించే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ఎటువంటి లోపాలు జాప్యాలు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం ఆరుగంటలకే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వి.వి పాట్ మిషన్లు సంసిద్ధంగా ఉండాలన్నారు. సెక్టోరల్ అధికారులు తమకు కేటాయించిన ప్రతి పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షించాలని, పోలింగ్ అధికారులకు, సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. మెషిన్ల అమరికలు, బ్యాలెట్ పేపరు సక్రమంగా ఉన్నదా లేదా వివి పాటు కనెక్షన్లు, పనిచేస్తున్నది లేనిది గుర్తించి తెలియజేయాలన్నారు. ముందుగా జరిగే మాక్ పోలింగ్ నకు ఎటువంటి ఆటంకం కలగదన్నారు. ఏ పరికరంలో నైనా ఆటంకం ఏర్పడితే తక్షణం వేరొకటి అందజేస్తామన్నారు. పిఓ లు ఏపీవో లకు యంత్రాల అమరికలను గూర్చి శిక్షణ ఇస్తారని, ముందుగా తనిఖీచేసినవే వారికి అందజేస్తారని చెప్పారు. సెక్టోరల్ అధికారులు కూడా పోలింగ్ పైన అక్కడి ఏర్పాట్లు యంత్రాల నిర్వహణ అమరికల పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి జి సురేష్, నియోజకవర్గంలోని 24 మంది సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనంలోకి దూసుకుపోతున్న సీతారాం



అనకాపల్లి : అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గ్యాస్ సిలిండర్ గుర్తుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల సీతారాం ప్రచార పరంగా అమిత వేగంతో జనం మధ్యకు దూసుకుపోతున్నారు. అలాగే ఓటర్ల నుంచి కూడా ఆయనకు విశేష స్పందన లభిస్తోంది. మంగళవారం కొత్తూరు, పిసినికాడ, శారదా నగర్, గాంధీనగరం ప్రాంతంలో ఆయన విస్త ృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి రాజకీయాల్లో మంచి మార్పు కోసం ఈ సారి తనకు అవకాశం కల్పించాలని కోరారు. తనను గెలిపిస్తే అన్ని సంక్షేమ పథకాలు ప్రజల పాదాల వద్దకు తీసుకెళ్లి అందజేస్తామన్నారు. స్థానికుడే నాయకుడు., నాయకుడే స్థానికుడు అనే నినాదంతో పోటీ చేసే జై అనకాపల్లి సేనను ప్రజలు ఆశీర్వదించి స్థానికతకు పెద్ద పీట వేయాలని ఈ సందర్భంగా సీతారాం కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ ఉమర్, దాడి బుజ్జి, ఉత్తాడ రామరాజు, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పామ్ పైడిరాజు, మారిశెట్టి శ్రీనివాసరావు, పండు గోవింద్ రాజనాల శ్రీకాంత్, సి.హెచ్.భాను .ఐనాల నాయుడు , కోరుకొండ సురేష్, కోరుకొండ జగదీష్ ,కాకినాడ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**విజయభాను**
**సంపాదకీయం**

## ఆమోదయోగ్యంగా పోటీ

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అమేథీతో పాటు మరో (సురక్షిత) స్థానం నుంచి కూడా లోక్‌సభకు పోటీ చేయాలని నిర్ణయించుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. కాంగ్రెస్ పార్టీని పునరుద్ధరించాలని, కేంద్రంలో అధికారం చేపట్టాలని కోరుకుంటున్నప్పుడు, కనీసం తన కోసం ఒక భద్రమైన స్థానాన్ని వెదుక్కోవడంలో తప్పేమీ లేదు. కానీ ఆయన కేరళలోని వాయనాడ్ నియోజకవర్గాన్ని ఎంచుకోవడంతో పాటు అందుకు చెబుతున్న కారణాలు కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలకు, శ్రేయోభిలాషులకు కూడా ఆమోదయోగ్యంగా లేవు. దక్షిణ భారతదేశ ఆకాంక్షలు తీర్చడానికే రాహుల్ గాంధీ వాయనాడ్‌ను ఎంచుకున్నారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ నియోజకవర్గం కర్ణాటక, తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో ఉన్నందు వల్ల ఆయన పోటీ ప్రభావం దక్షిణాది అంతటా ప్రసరిస్తుందని కూడా అంటున్నారు. నిజానికి దేశ సమగ్రత దృష్ట్యా, నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల ఆకాంక్షలను తీర్చాలనే ఉద్దేశమే ఉంటే రాహుల్‌గాంధీ ఈశాన్యం నుంచి పోటీ చేయాల్సింది. దక్షిణాది రాష్ట్రాలకు రాహుల్ వచ్చి ఉద్ధరించాల్సిన అవసరమేమీ లేదు. రాహుల్ వాయనాడ్‌ను ఎంచుకోవడానికి కారణాలు వేరే ఉన్నాయనేది స్పష్టం. రాహుల్ గాంధీ అమేథీకే పరిమితం కాకుండా, మరో సురక్షిత స్థానాన్ని ఎందుకు ఎంచుకోక తప్పని పరిస్థితి ఏర్పడ్డది. సోనియాగాంధీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో కానీ, రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న అమేథీలో కానీ జరిగిన అభివృద్ధి నామమాత్రమే. యూపీలోని అత్యం త పేదరికం తాండవిస్తున్న ఝాన్సీ, ఎటావా వంటి ప్రాంతాల కన్నా ఈ నియోజకవర్గాలు వెనుకబడి ఉన్నాయి. విద్య మొదలుకొని, విద్యుత్ వరకు సామాజికాభివృద్ధి సూచికలు ప్రజల దయనీయ మైన స్థితిని వెల్లడిస్తున్నాయి. పార్లమెంటులో నలభైకి పైగా స్థానాలు మాత్రమే కలిగిఉండి, ప్రతిపక్ష హోదా కూడా పొందలేకపోయిన కాంగ్రెస్ పార్టీ బీజేపీకి ప్రత్యామ్నాయంగా మారి, అధికారానికి రావాలని ప్రయత్నిస్తున్నది. ఈ దశలో రాహుల్ గాంధీ అపరిపక్వతతో తప్పటడుగులు వేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగడమే కాకుండా, వ్యక్తిగతంగా ఆయన నాయకత్వ పటిమ ప్రశ్నార్థమవుతున్నది. పార్లమెంటు ఎన్నికలలో సోనియా, రాహుల్ విజయం సాధిస్తున్నప్పటికీ, అసెంబ్లీ ఎన్నికలలో ఆ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించకపోవడం గమనార్హం. రాష్ట్రంలోని బలమైన రాజకీయ పక్షాలతో లోపాయికారి అవగాహన మేరకే ఈ ఇరువురు ప్రముఖులు గెలుస్తున్నారే తప్ప, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌పార్టీ బలహీనం గా ఉన్నది. 2017 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ను పరిశీలిస్తే కాంగ్రెస్ పరిస్థితి తెలిసిపోతుంది. రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానం పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో- మూడింటిలో కాంగ్రెస్ ఓడిపోయింది. రెండు బీజేపీ గెలుచుకోగా, ఒకటి సమాజ్‌వాది పార్టీ చేతిలో ఉన్నది. హర్‌చంద్‌పూర్ స్థానంలో స్వల్ప మెజారిటీతో గెలిచిన రాకేశ్ సింగ్ కాంగ్రెస్‌ను వదిలి బీజేపీ తో సన్నిహితంగా ఉంటున్నారు. ఇక అమేథీ లోక్‌సభ స్థానం పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుచుకున్నది ఒక్కటే. మూడు బీజేపీ, ఒకటి సమాజ్‌వాది పార్టీ దక్కించుకున్నాయి. రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ రెండవ స్థానంలో కూడా లేదు. అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ సరళి ప్రకారం-రాయ్‌బరేలీలో కాంగ్రెస్‌కు బీజేపీపై 30 వేల ఓట్ల ఆధిక్యం ఉన్నది. కానీ అమేథీలో కాంగ్రెస్‌పై బీజేపీకి లక్షా తొమ్మిది వేల ఆధిక్యం ఉన్నది. రాయ్‌బరేలీ, అమేథీ లోక్‌సభ నియోజవర్గాల్లోని పది అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని గెలుచుకున్న బీజేపీ కాంగ్రెస్‌ను ఖాళీ చేయాలనే పట్టుదలతో చేరికలను ప్రోత్సహిస్తున్నది. ఈ పరిస్థితు ల్లో మిత్రపక్షాలైన సమాజ్‌వాది, బీఎస్పీలతో రాహుల్ గాంధీ సత్సంబంధాలను నెలకొల్పుకోవలసింది. కానీ ఎస్పీ-బీఎస్పీ కూటమిని దెబ్బకొట్టాలనే లక్ష్యంతో ప్రియాంకను, జ్యోతిరాదిత్య సింధియాను రంగంలోకి దింపారు. కాంగ్రెస్ నాయకత్వం రెచ్చగొట్టే ప్రకటనలను చేసింది. ఈ నేపథ్యంలో రాయ్‌బరేలీ, అమేథీలలో ఎస్పీ, బీఎస్పీ పరోక్ష మద్దతు అనుమానాస్పదంగా మారింది. అమేథీలో పరిస్థితి వల్ల రాహుల్ మరోచోటికి తరలిపోవడంలో తప్పేమీ లేదు. కానీ తాము ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని ఏదైన బలమైన స్థానాన్ని ఎంచుకొని బీజేపీతో తలపడితే బాగుండేది. దేశవ్యాప్తంగా బీజేపీని ఢీకొనే నాయకుడిగా గుర్తింపు లభించేది. దక్షిణాది నుంచే పోటీ చేయదలుచుకుంటే కర్ణాటకలోని ఏదో ఒక స్థానంలో బీజేపీని ఎదుర్కొంటే బాగుండేది. కానీ ఇవన్నీ వదిలి వామపక్షం బలంగా ఉన్న కేరళలో పోటీ చేయడం వ్యూహాత్మకంగా తప్పుడు నిర్ణయంగా కనిపిస్తున్నది. సార్వత్రిక ఎన్నికల అనంతరం అవసరమైతే వామపక్ష మద్దతు పొందే అవకాశాన్ని కాపాడుకోవలసింది.

# క్షేత్రస్థాయినుండి పార్టీ బలోపేతం

## వెంకట రామయ్య ప్రచార జోరుతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు




సబ్బవరం : పెందుర్తి అసెంబ్లీ జనసేన అభ్యర్థి చింతలపూడి వెంకట రామయ్య ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసుకుంటూ ఊహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అందరిని కలుస్తూ ప్రచారం సాగిస్తూ న్నారు.నామినేషన్ వేసిన దగ్గర నుండి మూడు వందల మంది కార్యకర్తలు జనసేన అభ్యర్థి గెలుపు కోసం గ్రామాల్లో ప్రచారం సాగిస్తున్నారు. 2009 ప్రజారాజ్యం తరపున గాజువాక ఎమ్మెల్యేగా గెలిచారు. ఈసారి జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో పెందుర్తి బరిలో చింతలపూడిని నిలిపారు. ఈ నియోజకవర్గంలో వెలమ కులస్థులైన బండారు తెలుగుదేశం నుండి, యువకుడైన అధీప్‌రాజ్ వైసిపి నుండి పోటీ చేస్తున్నారు. వారిద్దరికి వెలమ కులస్థుల ఓట్లు చీల్చగా మిగతా కులస్తులు కాపు కులస్థులు ఓట్లు మీద జనసేన అభ్యర్థి ఆధారపడి ఉన్నారు. గతంలో పెందుర్తి నియోజకవర్గంలో కాపు కులస్థుడైన పంచకర్ల రమేష్‌బాబు గెలిచారు. అదే ఊపుతో గెలుస్తామని చింతలపూడి ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైసిపి పార్టీ నుండి పోటీ చేస్తున్న అధీప్‌రాజ్ యువకుడు అవ్వడం వలన ఈ ప్రాంత వాసి కాబట్టి గెలిపిస్తే బాగుండునని కొంత మంది ఆలోచన. టిడిపి అభ్యర్థి బండారు ఇంతకు మందు లాగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేసినా, జనసేన అభ్యర్థిని తట్టుకోవడం కష్టమని, ఎవరి గెలుపు అంత సునాయాసంగా ఉండకపోవచ్చు. చింతలపూడి గెలిచినా ఆశ్చర్యపోనక్కరలేదని కొంత మంది అనుభవజ్ఞులు అంటున్నారు.



చోడవరం నియోజకవర్గం, రావికమతం మండలంలో తోటకూరపాలెం, తట్టబంద కాసిరెడ్డిపాలెం గ్రామాలలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ మరియు పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు పైనతెలిపిన గ్రామాలల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి అని ప్రజలను కోరారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అద్యక్షులు జగ్గారావు డీసీఎంస్ మాజీ ప్రెసిడెంట్ ముక్కా మహాలక్ష్మి నాయుడు, బాపునాయుడు రాజాన నరసింహులు పాల్గొన్నారు.



ఉత్తర నియోజకవర్గ0 39వ వార్డు మాధవధారలో టీడీపీ అధికార ప్రతినిధి సనపల పాండు రంగారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీడీపీ ఎం పి, ఎం ల్ ఏ క్యాంప్ కార్యాలయంలో ' ఓటర్ క్లారిఫికేషన్ కౌంటర్ ' ఎర్పాటు చేశారు. ఓటర్లు తమ ఓటును ఓటర్ లిస్ట్ లో ఉందో లేదోపూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చునని పాండు రంగారావు తెలియజేసారు. అలాగే విశాఖ పార్లమెంటరీ అభ్యర్థి శ్రీ భరత్ ను, ఉత్తర నియోజకవర్గ ఎం.ల్.ఏ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ను సైకిల్ గుర్తు పై తమ అమూల్యమైన ఓటును వేసి గిలిపి0చాలని పాండు పిలుపునిచ్చారు.

# మన జగనన్నతోనే రాజన్న రాజ్యం సాధ్యం కె.కె. రాజు



విశాఖపట్నం : వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ను ముఖ్యమంత్రి చేయటం ద్వారా నే రాజన్న రాజ్యం సాధ్యమని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. ఎలక్షన్ ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం 40 వార్డు లో మర్రిపాలెం పంజాబ్ హోటల్ జంక్షన్ నుండి ప్రారంభమై సాయి నగర్, మసీదు వీధి, మహారాణి వీధి, జ్యోతి నగర్ ఏరియాలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ 40 వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇంటింటి కి తిరిగి నవరత్నాలు పథకాలు గురించి వివరించి కరపత్రాలు అందజేసారు, వీధుల్లో ప్రతీ వారికి అభివాదం చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సత్తి రామకృష్ణ రెడ్డి, సరగడం చిన అప్పల నాయుడు, నారాయణ రెడ్డి, కె చిరంజీవి, షేక్ బాబ్జి, తుళ్ళి చంద్ర శేఖర్ తో పాటు 40 వార్డులో గల నాయకులు, రాష్ట్ర పార్లమెంట్, సిటీ, నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు



ప్రచారాన్ని హోరేత్తిస్తున్న శ్రీ భరత్ విశాఖలో పెదవాల్తేర్ మార్కేట్ పరిశరాల్లో విస్తృతంగా పర్యటించారు.. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూన్న భరత్ స్తానిక తూర్పు నియోజకవర్గం ఎమ్మేల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గోన్నారు, షిష్ మార్కేట్ స్థానికులతో ముచ్చటించిన భరత్ చేపల వ్యాపారులను ఆత్మీయంగా పలకరించి మద్దతు కోరారు. భరత్ రాకతో మార్కేట్ లో సందడి నెలకోనగా మార్కేట్ టిడిపి కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గోన్నారు.



విశాఖ లోకసభ జనసేన అభ్యర్థి వి.వి. లక్ష్మీనారాయణ ఈరోజు ఎన్నికల ప్రచారాన్ని గాజువాక నియోజక వర్గం స్టీల్ ప్లాంట్ గేట్ మీటింగ్ తో ప్రారంభించారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులను కలుసుకొని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్టీల్ ప్లాంట్ ముఖ్య సమస్య సొంత ఖనుల ఏర్పాటుకు హామీ ఇచ్చారు. తరువాత వెస్ట్ నియోజకవర్గం లో ప్రచారాన్ని కొనసాగించారు. అక్కడ ఆటో కార్మికుల సమస్య లను తెలుసుకొన్నారు. ఆయన స్వయంగా ఆటో ను నడిపారు. రోడ్ షో నిర్వహించరు. ఆయనతో పాటు జనసేన్ అభ్యర్థి సత్యనారాయణ మూర్తి కూడా పాల్గొన్నారు.



నావెల్ డాక్ యార్డ్ ఉద్యోగ కార్మికుల మద్దతు కోరుతూ విశాఖ టిడిపి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ భరత్ ప్రచారం పశ్చిమ ఎమ్మేల్యే గణబాబుతో కలిసి కార్మికులను కలుసుకున్న భరత్ డాక్ యార్డ్ గేట్ వద్ద కార్మికులను ఆత్మీయంగా పలకరించారు.

# అవినీతిపరులను తరిమికొడదాం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వద్దాం : మళ్ల



ములగాడ:తెలుగుదేశం పార్టీ చేస్తున్న అవినీతి పాలనను ప్రజల దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి లంటూ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు మళ్ళ విజయప్రసాద్ అన్నారు జీవీఎంసీ 49 వ వార్డు పరిధిలోగల మల్కాపురంలో పురవీధుల్లో అంగరంగ వైభవంగా మేళ తాళాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిలక రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మళ్ళ విజయప్రసాద్ పాల్గొని ప్రచారాన్ని హోరెత్తిస్తు అనంతరం ఇంటింటా కరపత్రాలు పంచుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలను ప్రజలకు వివరించారు పురవీధుల్లో ఉన్న మహిళలు మళ్ళ విజయ్ ప్రసాద్ కు నీరాజనాలు పలుకుతూ హారతులతో పూలమాలలతో స్వాగతం పలికారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అవినీతి పార్టీ అంటూ ప్రజల యొక్క ఆస్తులను దొంగల పార్టీ అంటూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలు అన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దోచుకున్నారని నిజమైన పేదవారికి ఎటువంటి సంక్షేమ పథకాలు గాని అందలేదు దంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నీ ప్రజలకు చేరుతాయని గతంలో నేను శాసనసభ్యులుగా పని చేసేటప్పుడు ప్రతి ఒక్కరిని కష్టసుఖాలను తెలుసుకుంటూ వారి పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి పథకాలు అందించామని ముఖ్యంగా కొండ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని మీ కుటుంబంలో ఒక సభ్యునిగా మీ పెద్ద కొడుకుగా రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ఉ ఉ గుర్తును ఫ్యాన్ పై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బద్రీనాథ్ బల్ల లక్ష్మణరావు నూనెల వెంకటరమణ చట్టి నూకరాజు కొల్లి నూకరెడ్డి మళ్ల ధనలత బుష సుకన్య బుష అప్పలరెడ్డి మహేష్ రెడ్డి శాతం మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వై.సి.పి ప్రచారం లో సినీ నటుడు ఆలీ



భీమునిపట్నం మంగళవారం భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివా సరావు (అవంతి), తన సతీమణి జ్ఞానేశ్వరి మరియు తన కుమార్తె డాక్టర్ ప్రియాంక గారి తో ఎన్నికల ప్రచారం లో భాగంగా పద్మనాభం మండలం , శేరికాండం గ్రామంలో మహిళా మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైస్సార్సీపీ నాయకులు, ప్రముఖ హాస్య నటుడు ఆలీ విచ్చేసారు. అవంతి మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించడమే ధ్యేయంగా వైస్సార్సీపీ పార్టీ లక్ష్యంమని అన్నారు ప్రతి పేద, బడుగు ప్రజలకు , కులమతాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఆడపడుచుకీ అందడమే లక్ష్యంమని, జగన్ అన్న రాగానే నవరత్నాలు పథకాలు అందరికి అందుతాయని చెప్పారు. , సినీ నటుడు ఆలీ మాట్లాడుతూ త్వరలోనే రాజన్న రాజ్యం రాబోతుందని ఫ్యాన్ గుర్తు కి వోట్ వేసి జగన్ ను సీఎం గా చేసి , అవంతి శ్రీనివాస్ ని భీమిలి ఎం ఎల్ ఎ గా, ఎం వీ వీ సత్యనారాయణ ని ఎంపీ గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ రాంబాబు, పార్టీ నాయకులు గిరిబాబు ,లక్ష్మణ్ (కోరాడ), గోపి బాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ , అరుణ శ్రీ , జి. జ్యోతి .పార్టీ నాయుకులు కార్యకర్త లు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2560004

**ప్లాట్లు అమ్మకంనకు గలవు**
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## శబ్ధ కాలుష్యంలో పెద్దాపురం



పెద్దాపురం : ఎన్నికల ప్రచార నిమిత్తం పోటీ చేసే పార్టీల అభ్యర్థులు, పార్టీల ప్రచారం కొరకు పెద్దపెద్ద వాహనాలకు, మైకులతో విపరీతంగా ప్రచారం చేయడంతో పట్టణంలో శబ్ధ కాలుష్యంతో వృద్ధులు, వ్యాధిగ్రస్తులు, హాస్పిటల్‌లో ఉన్న చికిత్స పొందుతున్నవారు, ప్రచారాల హోరుతో ఇబ్బందులకు గురి అవుతున్నామని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సిఐ యువకుమార్ తెలిపారు. కావున పోటీలో ఉన్న పార్టీలు చేసే ప్రచార వాహనాలను పార్టీకి ఒకటి చొప్పున, వాహనానికి ఒక్క మైక్ మాత్రమే ఉండే విధంగా నిబంధనలు విధించినట్లు తెలిపారు. దీంతో మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు బీజేపీ, తెలుగుదేశం, వైయస్ఆర్‌సీపీ, జనసేన పార్టీల వాహనాలను పిలిపించి తగిన చర్యలు తీసుకొని, శబ్ధ కాలుష్యం లేకుండా నిబంధనలు విధించినట్లు యువకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీలోకి చేరికలు

రోలుగుంట : ఎన్నికల నేపథ్యంలో పార్టీల నుంచి వలసలు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ మేరకు కొవ్వూరు గ్రామంకు వచ్చిన టీడీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు సమక్షంలో వైసిపికి చెందిన సుమారు 25 మంది కార్యకర్తలు తెలుగుదేశంలో చేరారు. గ్రామానికి చెందిన ఉగ్గిన సత్తిబాబు, యర్రంశెట్టి కళ్యాణం, చిన్నంనాయుడులతో పాటు మరో 20 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

## స్టీల్ సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ విద్యాశ్రీకి రూ.5 లక్షలు విరాళం

-కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : విశాఖనగరానికి చెందిన స్టీల్ సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ సంస్థ జివియంసి పాఠశాలల్లో యస్.యస్.సి లో ఉత్తమర్యాంక్ సాధించిన బాలబాలికలకు కార్పొరేట్ విద్య నందించడానికి ఉద్దేశించిన విద్యాశ్రీ పథకానికి రూ.5 లక్షలు విరాళాన్ని మంగళవారం అందజేయడం పట్ల అభినందనలు తెలిపారు. స్టీల్‌సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ కె.సత్యనారాయణ, మేనేజింగ్ డైరక్టర్ సతీష్‌కుమార్ ఆర్య, సి.ఎఫ్.ఓ ఎన్.రాము రూ.5 లక్షల చెక్కును కమిషనర్ హరి నారాయణన్‌కు అందజేశారు. కార్యక్రమంలో బాల్యం పి.ఓ యస్.టి.వి రత్నకుమార్ పాల్గొన్నారు. అదేవిదంగా అదనపు కమిషనర్ (ఫైనాన్స్) టి.సకలారెడ్డి, స్టీల్ సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ సంస్థను అభినందించారు.

## రావాడలో ఉచిత వైద్య శిబిరం



పరవాడ: పరవాడ మండలము రావాడ పంచాయితీ పరిధిలో ఉచిత వైద్య శిభిరంనోకియా డిఇఎఫ్ ఆద్వర్యములో జరిగింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపు చిన్నా హాజరై ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తెలుగుదేశం విస్తృత ప్రచారం

పెద్దాపురం : ఎన్నికల ప్రచారం నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చినరాజప్ప ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. పెద్దాపురం మండలంలో గల తిరుపతి, తూర్పు పాకల, మర్లావ, కాండ్రకోట గ్రామాలలో పార్టీ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. భారీ కార్యకర్తలతో, గ్రామాలలో ప్రచారంలో ప్రజలు చినరాజప్పను హారతులతో ఆహ్వానించారు. విస్తృతంగా జరిగిన ఈ కార్యక్రమం గ్రామాల ప్రజలను విపరీతంగా ఆకర్షించింది. చినరాజప్పతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రస్తుత ఎన్నికలు చారిత్రాత్మకమైనవి

**- ఏపీ అభివృద్ధిచెందాలంటే బాబు సీఎం కావాలి - ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న గంటా**



విశాఖపట్నం: విశాఖ ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం చేస్తూ నియోజకవర్గంలో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులపై ప్రచారంలో పైచేయి సాధిస్తున్నారు. అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియంలో ఉదయం వాకర్స్ ను, కలుసుకుని ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు చారిత్రాత్మకమైనది ఎన్నికల్లో చంద్రబాబు కచ్చితంగా విజయం సాధించ వలసిన అవసరం ఉందని లేనిచో భవిష్యత్తు అంధకారమవుతుందని ప్రజలకు గంటా తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా వాకర్స్‌కు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు.. నలభై సంవత్సరాల రాజకీయ అనుభవంగల చంద్రబాబు ఓవైపు, 31 కేసుల్లో నిందితుడిగా ఉండి 16 నెలలు జైలులో ఉన్న జగన్ ఓ వైపు ఎన్నికల్లో పోటీ పడడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని అన్నారు. విజ్ఞులైన ప్రజలు ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. రాష్ట్రం లోని 175 అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ 150 స్థానాలను గెలుచుకుంటుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని అన్నారు .ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, తెలుగుదేశం సీనియర్ నేత భరణికాన రామారావు , తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM.**
**I.A.No.335/18 O.S..../2015**
**Between**
**Dasika Surya Haritha**
**Rep by her father D.Srinivas ...Plaintiff/Petitioner**
**And**
**Ganesh Township (P) Ltd,**
**43-20-25A, Dondaparthy Junction,**
**Visakhapatnam-530016.**
**Presently at D.No.49-8-16,**
**Khasim Naidu Residency, 102, First floor,**
**Opp.Union Bank, Lalitha Nagar,**
**Visakhapatnam-530016.**
**Represented by Managing Director E.Radhika**
**...Respondent/Defendant**

**Notice**

పై దావాలో అనగా I.A.No.335/18, O.S.No.../2015 శ్రీ కోర్టు వారు మీ తాలూకా హాజరు నిమిత్తం ఎన్నిసార్లు నోటీసు పంపినా తీవ్ర జాప్యం మరియు తిరస్కరించబడడం వల్ల శ్రీ కోర్టు వారు పత్రికాముఖంగా హాజరు నిమిత్తం తెలియపరచమని order వేసి ఉన్నారు. కావున పై దావా నంబరు I.A.335/18, O.S.../2015 వాయిదా **Dt.22/4/19** న ఉన్నది. పై వాయిదాకు మీరు గాని, మీ వకీలు ద్వారా గాని **Dt. 22/4/19** న **ఉదయం 10 గం॥లకు** హాజరు అయి మీ తాలూకా వాదన తెలియజేసుకోవలెను. లేనియెడల మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానము చేయుదురని తెలియపరచడమైనది.

విజయనగరం — **K.Ravi Babu**
dt: 1-4-2019 — **Advocate for Plaintiff/Petitioner**

**IN THE HONOURABLE COURT OF THE ADDL FAMILY JUDGE, AT VISAKHAPATNAM.**
**F.C.O.P No: 1777/2018**
**Between :-**
**Singampalli Venkatesh ...Petitioner**
**And**
**Singampalli Saritha ...Respondent**
**Respondent**
**Singampalli Saritha, W/o.Venkatesh,**
**Hindu, age 30 years, House Wife, r/at.M.I.G-B-193.**
**Sagar Nagar, Visakhapatnam.**

Please take notice that the above petition filed by the petitioner for grant of divorce against you and the above matter coming for your appearance and stands posted to **30-04-2019 at 10:30am.**

There fore you are calling upon to appear before the Honourable Court on **30-04-2019 at 10:30 am** either in person or through an advocate failing which the matter will be decided set ex-party by this Honourable Court in your absence.

**(By Order of the Court)**

**Y.Rama Mohana Rao,**
**R.Madhavi Krishnaveni,**
**Advocates,**
**Visakhapatnam.**
**Cell No: 9291667603**
**0891-2734587**

# ఓటు వేయాలంటే కిలోమీటరు దూరం రావాల్సిందే

కొయ్యూరు : ఓటు హక్కును వినియోగించుకోవాలంటే కొన్ని కిలో మీటర్ల దూరం నడిచి రావాల్సిందే. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలకు భవనాలు లేవు. అలాగే పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలంటే పలు గిరిజన గ్రామాలు కిలో మీటర్ల దూరం నడిచి వెళ్లాల్సిందే. మండలంలో 56 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా పిఎల్. కొత్తూరు, రేవులకోట పోలింగ్ కేంద్రాలకు చేరాలంటే సుమారు పది కిలో మీటర్ల దూరం కొండ ఎక్కాల్సిందే. ముఖ్యంగా పిఎల్ కొత్తూరులో పోలింగ్ కేంద్రానికి ఎలాంటి భవనం లేదు. 2014 ఎన్నికల్లో సైతం తాత్కాలికంగా పాకను ఏర్పాటు చేసి పోలింగ్ నిర్వహించారు. ఇక రేవులకోట పోలింగ్ కేంద్రం వెళ్లాలంటే యు.చీడిపాలెం నుంచి గానీ లేదా నక్కలమెట్ట నుంచి గానీ కనీస రహదారి సౌకర్యం లేదు. ఇక్కడకు రెండు, మూడు కొండవాగులు దాటుకుంటూ పోలింగ్ కేంద్రానికి వెళ్లాలి. ఇక కిత్తలోవ ఓటర్లు 12 కిలో మీటర్లు దూరంలోని కొమ్మిక పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి. దీంతో ఓటు హక్కు వినియోగానికి వయోభారంతో ఉన్న వారు వెనకడుగు వేస్తున్నారు. మఠ్రివాడలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం అధ్వాన్నంగా ఉంది. ఇప్పటి వరకు సిమెంట్ గోదాంలా వాడారు. సిమెంట్ తీసిన శుభ్రం చేయకపోవడం, మరమ్మత్తులు లేకపోవడంతో ఈ కేంద్రం పోలింగ్‌కు అనువుగా లేదు. అలాగే శరభన్నపాలెం పంచాయతీ సరమండ, దద్దుగుల గ్రామాల ఓటర్ల శరభన్నపాలెం పోలింగ్ కేంద్రంలో ఓటు వినియోగించాలి. ఇందుకు అడ్డదారిలో రెండు కొండలు దిగి 15 కిలో మీటర్లు నడిచి వస్తేగానీ ఓటు వేసుకోలేరు. ఇక జికెవీధికి దగ్గరలో ఉన్న మండపల్లి ఓటర్లు యు.చీడిపాలెం పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఇక్కడకు మందపల్లి ఓటర్లు రావాలంటే కొండలు దాటి 25కిలో మీటర్లు బంగారుబంద మీదుగా వస్తేనే గానీ ఓటు వేసుకోలేరు. ఇలా మండల వ్యాప్తంగా పలు పోలింగ్ కేంద్రాలకు కనీస వసతులు లేక కొన్ని భవనాలు లేక మరికొన్ని రహదారి సౌకర్యం లేక గిరిజనులు ఓటింగ్‌కు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# 19వ వార్డు పరిశుభ్రతకు దోహదపడండి

**- రెసిడెన్షియల్, కమర్షియల్ ఏరియాలను పరిశుభ్రం చేయండి -కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం : మూడవ జోన్ 19వ వార్డు పరిశుభ్రతకు దోహదపడాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొ న్నారు. 19వ వార్డులో మంగళవారం పర్యటించి పలు సూచనలు చేశారు. గెడ్డలు, కాలువలలో చెత్త వేయకుండా చూడాలని పేర్కొన్నారు. రామనగర్ గెడ్డను పరిశీలించిపూడిక తీయాలని ఆదేశించారు. గెడ్డలు, కాలువలలో సిల్ట్ తొలగించడం ద్వారా మురుగు నిల్వ లేకుండా చూడడంతో బాటు దోమల ఉత్పత్తికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వార్డులోని అన్ని ఓపెన్ సైట్లను పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అపార్ట్‌మెంట్లలో తడి-పొడి చెత్తను వేరుచేసి ఇవ్వక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకమీదట చెత్తను వేరుచేసి ఇవ్వకపోతే త్రాగునీటి పైపులైన్ ఆపుచేయాలని పేర్కొన్నారు. అందరు నగరపరిశుభ్రతకు దోహదపడాలని, పరిశుభ్రతతోనే ఆరోగ్య వార్డులుగా, ఆరోగ్య విశాఖగా రూపొందుతుందని అభిలషించారు. అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తిస్తే అబినందనలుంటాయని, లేకుంటే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. రామనగర్ బజార్‌లో అమడర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్‌కు త్రవ్విన కాలువలు నీటితో నిండి ఉండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. లీకేజి ఎక్కడఉందో చూసి సరిచేయాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఇ.ఇ గణేష్‌కుమార్, ఏసిపి సత్యనారాయణ, ఏఇలు కుమార్ రాజు, విల్సన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువసమైక్య పర్తియాత్ర ప్రారంభం






విశాఖపట్నం : అక్కయ్యపాలెం ఉత్తరాంధ్ర భగవాన్ శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల యువకులు మంగళవారం ఉదయం 6 గంటలకు బీవీకే కాలేజ్ నుండి 500 బైక్‌ల మీద 1000 మంది యువకులు పుట్టపర్తికి బయల్దేరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎస్.జి.చలం స్వామివారి రథానికి మంగళహారతి ఇచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు వి.ఆర్.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అతి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్ని రైల్వే ఏరియా కన్వీనర్ పి.మోహనరావుచే జరిపించబడింది. అక్కయ్యపాలెం సెంటర్‌లో స్వామివారి రథానికి బి.కుసుమ, సరోజిని, విజయకుమార్, ఆర్.ఇందుమతి తదితరులు స్వామివారి రథానికి హారతిచ్చి సాగనంపారు.

# ఒక్కడై పోరాడుతున్న మంత్రి మల్లాడి

## ఎన్నికల సమయంలో వచ్చే నాయకులను ఓడించాలి.. యావత్ పిలుపు

యానాం : ఎన్నికలు వచ్చే ప్రతిసారి వివిధ పార్టీల నాయకులు ప్రజలను ఓట్లు అభ్యర్థిగా చేరువేస్తూ ప్రలోభాలకు గురుచేస్తూ వెళ్ళిపోవడం తప్పా యానాం అభివృద్ధికి నిరంతం పాటుపడుతున్న ఒకే ఒక్క నాయకుడు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఎవరికి మద్దతు ఇచ్చే అభ్యర్థికి ఓటు వేయాలని నియోజకవర్గ యువతకు పిలుపునిచ్చారు. యానాంలో వున్న వివిధ పార్టీల నాయకులు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో యానాం ఓటర్లకు ఓట్లు వేయాలని ప్రచారం చేస్తూ వివిధ రకాలుగా ఓట్లుకు తాయిలాలు అందజేసి ఫలితాలు వచ్చిన తరువాత గెలిచిన అభ్యర్థి ద్వారా యానాం అభివృద్ధికి నిధులు తీసుకురావడానికి ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. గత పార్లమెంటు ఎన్నికలలో గెలిచిన ఎన్ఆర్ పార్టీ అభ్యర్థి యానాం అభివృద్ధికి ఒక రూపాయి కూడా కేటాయించలేదు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీవ్ర నష్టం వాటిల్లిన పరామర్శకు రాకపోగా, పరిహారానికి నిధులు విడుదల చేయలేదని బాధితులు కోరిన నేటికి ఎందుకు నిధులు విడుదల చేయలేదని యువకులు ప్రశ్నించారు. అసంఘటిత కార్మికులకు పుదుచ్చేరి కార్మికులకు రూ.4వేలు చొప్పున ఇచ్చి యానాంలో కార్మికలకు ఎందుకు ఇవ్వలేదన్నారు. జీవో విడుదల చేసిన నిలుపుదల చేశారన్నారు. నిధులు మత్స్యకారులకు పరిహారం ఏపీల ఇస్తే యానాం మత్స్యకారులకు ఇవ్వకుండా ప్రభుత్వ ఎకౌంట్‌లలో ఎందుకు జమ చేశారన్నారు. లిపింగ్ ఛానల్ పనుల నిధులు ఎందుకు విడుదల చేయలేదన్నారు. దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారన్నారు. యానాం గుర్చి అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు హోదాలో మాజీ సీఎం ఎన్.రంగనాథం ఏ విషయమైన ప్రస్తావిం చారా! ఆగస్టు, డిసెంబరులో వచ్చే వరదలు వలన బాధితుల తరపున మాట్లాడడం లేదన్నారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి చేసిన ప్రజా వ్యతిరేక కార్మికులకు మద్దతు ఇచ్చారని ప్రశ్నించారు. యానాం అభివృద్ధికి ఎవరు కృషి చేస్తే వారికై యానాం యువకులు మద్దతు ఇస్తారని ప్రకటించారు.

## ఉద్యోగాల భర్తీలో

# టీడీపీ యువతను మోసం చేసింది

**దక్షిణ బిజెపి అభ్యర్థి కొప్పుల రామ్‌కుమార్**



జగదాంబః ఉద్యోగాల కల్పనలో టీడీపీ ప్రభుత్వం యువతకు మోసం చేసిందని విశాఖ దక్షిణ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొప్పుల రామ్‌కుమార్ తెలియజేశారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్ధాంతాలు, నీతినిజాయితీలు కలిగిన పార్టీ బిజెపి అని అన్నారు. తాను స్వతహాగా దక్షిణ నియోజకవర్గం 23వ వార్డుకు చెందిన వాడినని, 1996 నుండి పార్టీకి విశేష సేవలందిస్తున్నానని తెలియజేశారు. రాష్ట్రంలో స్టిక్కరింగ్ పార్టీ పాలన కొనసాగుతోందని, పని బిజెపిది.. పేరు టీడీపీ వాళ్లకు చెందుతోందని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో దక్షిణ నియోజకవర్గం నుండి తాను ఎమ్మెల్యేగా గెలుపొందితే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని రామ్‌కుమార్ తెలిపారు.



18వార్డు లో చిన్న వాల్తేర్ లో తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిఅక్కరమని విజయనిర్మలగారు ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అక్కరమాని విజయనిర్మాల మాట్లాడుతూ ప్రతి సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నిస్తానని స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు గారు అభివృద్ధి అంటే ఆమడ దూరంలో ఉండటం చాలా ఆశ్చర్యంగా ఉందని జివిఎంసి నిర్వహించే పూజా కార్యక్రమాలకు హాజరై అదే అభివృద్ధి కార్యక్రమాలు గా చూపించడం చాలా విడ్డూరంగా ఉందని అభివృద్ధి అంటే ఏమిటో నేను గెలిచిన తర్వాత చూపిస్తాం అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రవి కుమార్ మహిళా అధ్యక్షురాలు యువజన విభాగం అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఉత్తరంలో వైసీపీ ప్రచార జోరు



విశాఖపట్నం : వైఎస్సార్ సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి కె.కె.రాజు ఎన్నికల ప్రచారం మంగళవారం 33వ వార్డులో హోరెత్తింది. స్థానిక నేతలు, పార్టీ అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో వెంటరాగా వార్డులోని తాటిచెట్లపాలెం, సంతోషిమాత గుడి లైన్, 80 ఫీట్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రచారం కొనసాగింది.

ఈ ప్రచారంలో టీడీపీ పాలనను ఎండగట్టారు. పార్టీ మేనిఫెస్టో నవరత్నాలను ప్రజలకు వివరించారు. జగనన్న పాలనలో కుల మత తర తమ భేదాల్లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. ఈ దోపిడీ పాలనకు చరమగీతం పలికి ఈ నెల 11న జరిగే సాధారణ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ ప్రచారంలో

వార్డు అధ్యక్షుడు దుప్పలపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీను, స్థానిక నేతలు ఆళ్ల శ్రీను, గంగా మహేష్, సుభాషిణి, రాణి, కుమార్, పద్మశేఖర్, తులసీరావు, బోర రవికుమార్, తిరుపతి, ఎం.డి.గౌష్ తదితరులు పాల్గొన్నారు.

## కె.కె రాజుకు మద్దతు తెలిపిన పండ్లు, కూరగాయల వర్తక సంఘ నాయకులు

విశాఖ ఉత్తర నియోజక వర్గంలోని పండ్లు, కూరగాయల వర్తక సంఘం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజుకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మద్రిపాలెంలోని గౌరీ కళ్యాణ మండపంలో మంగళవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కె కె రాజు మాట్లాడుతూ రోడ్ల పై ఎండనక వాననక పండ్లు, కూరగాయలు అమ్ముతూ జీవిస్తున్న అందరికి మంచి రోజులు రానున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి పార్టీ విజయానికి సహకరించాలని కోరారు. తమందరిపార్టీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే అధికారుల దౌర్జన్యాలనుంచి రక్షణ కల్పించడంతోపాటు, శాశ్వత దుకాణాల ఏర్పాటుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ అధినేత జగన్ ఇచ్చిన రూ. 10 వేలు వడ్డీలేని రుణం గురించి తెలుపగా వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్, గుజ్జు వెంకట రెడ్డి , వర్తక సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జివిఎంసి మూడో వార్డు పరిధిలో వైయస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు వామన రావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక సంఘాలను పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అక్కరమాని విజయనిర్మల గారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల కష్టాలు నాకు తెలుసు అని నేను కూడా భీమిలి మున్సిపాలిటీ ఛైర్మన్గా పని చేసినందుకు నాకు అనుభవం ఉందని ఆమె అన్నారు నేను అధికారంలోకి రాగానే ప్రతి మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేస్తానని అదేవిధంగా ప్రతి పేద కుటుంబానికి చెందిన కార్మికులకు ఇల్లు ను ఏర్పాటు చేయడానికి కూడా కృషి చేస్తానని ఆమె మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు జీవీఎంసీ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ సినీ నటి రమ్యశ్రీ అదేవిధంగా వార్డు యువజన విభాగం అధ్యక్షులు మహిళా విభాగం అధ్యక్షురాలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా దేవస్థానం ఛైర్మెన్ జన్మదిన వేడుకలు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం దేవస్థానం ఛైర్మన్ ఐవి. రోహిత్ గారి 29 వ పుట్టిన రోజు వేడుకలు దేవస్థానం బంగ్లా నందు సోమవారం ఏర్పాటు చేసారు.ఈ వేడుకలకు స్థానిక రాజకీయ నాయకులు అన్ని పార్టీలకు అతీతంగా రావడం జరిగింది.అలాగే దేవస్థానం ఉద్యోగస్తులు మరియు వ్రత పురోహితులు జన్మదిన వేడుకల్లో పాల్గొని రోహిత్ గారిని ఉద్దేశించి అలాగే కీ.శే.ఐవి. రామ్ కుమార్ గారిని ఉద్దేశించి వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేసారు.అలాగే యినుగంటి వంశం వారి వల్లే గ్రామం అభివృద్ధి చెందింది.అలాగే దేవాలయం అభివృద్ధి చెందిందని స్థానిక నాయకులు పెద్దలు తెలియజేసారు.అనంతరం ఛైర్మెన్ గారి జన్మదినోత్సం సందర్భంగా కేక్ కట్ చేసారు.అనంతరం పేదవారికి వస్త్రాలు, ఫ్రూట్స్,బిస్కెట్లు పంపిణీ చేసారు.

# బాదంగీర్ సాయికి ఉగాది పురస్కారం పట్ల హర్షం



విశాఖపట్నం : సద్గీత్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో ఈనెల 5న జరగనున్న ఉగాది ఉత్సవాల్లో ప్రముఖ రంగస్థల నటుడు, నిర్వాహకుడు బాదం గీర్ సాయిని ఉగాది పురస్కారానికి ఎంపిక చేసిన సందర్భంగా రంగసాయి నాటక సంఘం సలహాదారులు వర్రె నాంచారయ్య హర్షం వ్యక్తం చేశారు.

గత ముప్పై ఏళ్ళుగా విశాఖ మహానగరంలో నాటక కళాకారుడిగా, ప్రోత్సాహకుడిగా, పత్రికాసంపాదకుడుగా, మిమిక్రీ కళాకారుడుగా, రచయితగా పలు రంగాలకు సేవలందించారు. భారతదేశంలో ఏకైక నాటకగ్రంథాలయం స్థాపించిన ఘనతనందుకున్న బాదంగీర్ సాయి రంగసాయి నాటక సంఘం ద్వారా సురభి వారిచే ఎన్నో చారిత్రాత్మక, పౌరాణిక, సాంఘిక నాటక ప్రదర్శనలు నిర్వహించిన ఎ.వి.వి.ఎస్.మూర్తి (బాదంగీర్) కి ఈనెల 5న సాయంత్రం 6 గంలకు సుజాతనగర్లోని సామాజిక భవనంలో ఉగాది పురస్కారం ప్రదానం జరగనున్నదని, అందరూ పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

### నేడు చీడికాడలో
# వై ఎస్ విజయమ్మ ప్రచార సభ

దేవరాపల్లి : ఎస్సార్సీపీ నాయకురాలు వై ఎస్ .విజయమ్మ ఎన్నికల ప్రచార సభ చీడికాడలో బుధవారం నిర్వహిస్తున్నట్లు మాడుగుల వైసిపి అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు తెలిపారు.మంగళవారం అయన స్థానిక విలేకరులతో మాట్లాడారు .మధ్యాహ్నం 3 గంటలకు జరుగు ఈ ప్రచార సభలో ఆమె పాల్గొని మాట్లాడుతారని చెప్పారు .ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని కె .కోటపాడు ,దేవరాపల్లి ,చీడికాడ ,మాడుగుల మండలాల నుంచి వేలాదిగా తరలిరావాలని అయన కోరారు .

# ప్రచారంలో దూసుకుపోతున్న కమలం

యు: కొత్తపల్లి: కొత్తపల్లి మండలం లో కొమరగిరి గ్రామం శివారు ఆనంద నగర్ లో పిఠాపురం నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి బిల్లాకుర్తి రామేశ్వర రెడ్డి మంగళవారం ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ పట్ల దేశ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు కూడా అభిమానం కలిగి ఉన్నారని రానున్న ఎన్నికల్లో దేశంలోనూ రాష్ట్రంలోనూ బిజెపి పార్టీదే హవా అని ఆయన కొనియాడారు . నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల వల్ల ప్రజలు ఆకర్షితులయ్యారు అని తెలిపారు . యువతరానికి వ్యాపారం చేయాలంటే పెట్టుబడి అవసరమని అటువంటి పెట్టుబడిని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ముద్ర రుణం ద్వారా వారి కల నెరవేరిందని తెలియజేశారు . కట్టెల పొయ్యితో వంట చేసుకునే మహిళలకు ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉచిత గ్యాస్ పొయ్యి ద్వారా మహిళలు అందంగా జీవిస్తున్నారని తెలిపారు ప్రతి ఒక్కరూ రెండు ఓట్లను కమలం గుర్తు పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పిల్ల ముత్యాలు రావు , పసుపులేటి సత్యనారాయణ , బాబు దాసు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

# గంటాకు కళింగ సంఘం మద్దతు



విశాఖపట్నం: విశాఖ ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావుకు నియోజకవర్గంలో కుల సంఘాల నుండి మద్దతు లభిస్తోంది. కళింగ సంఘం గంటా శ్రీనివాసరావు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సంఘం నేత పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు ఆధ్వర్యంలో మురళి నగర్ లోని ఆయన స్వగృహంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా డాక్టర్ సూర్యారావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. చంద్రబాబు కాకుండా మరొకరెవరైనా ముఖ్యమంత్రి అయితే ప్రజల శ్వాస ఆగిపోతుందని తెలిపారు .టిడిపిని గెలిపించడానికి కళింగ కులస్థులంతా సమైక్యం కావాలని పిలుపు ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలు చారిత్రాత్మకమైనవని అన్నారు. నలభై సంవత్సరాల రాజకీయ అనుభవంగల చంద్రబాబు ఓవైపు, 31 కేసుల్లో నిందితుడిగా ఉండి 16 నెలలు జైలులో ఉన్న జగన్ ఓ వైపు ఎన్నికల్లో పోటీ పడడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని అన్నారు. విజ్ఞులైన ప్రజలు ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే అన్ని వర్గాల సంక్షేమం కోసం 115 సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ 150 స్థానాలను గెలుచుకుంటుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని అన్నారు .ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, తెలుగుదేశం సీనియర్ నేత భరణి కాన రామారావు ,తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం , టిడిపి నేత స్వాతి రెడ్డి, మహిళా నేత గాయత్రి, పెద్ద సంఖ్యలో కళింగ కులస్తులు పాల్గొన్నారు.



# భీమిలిలో టిడిపి ప్రచారం

భీమునిపట్నం : భీమిలి డివిజన్ ,18,19 వ వార్డు లలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో జరిగింది. 18,19 వ వార్డు లలో వున్నప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు అలాగే భీమిలి అసెంబ్లీ అభ్యర్థి సబ్బం హరిని, విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి మతుకుమిల్లి శ్రీ భరత్ ర్లను గెలిపించాలని కోరారు .

ఈ కార్యక్రమం లో ఎం సంజీవ్, జీ పోలిరాజు,ఎస్ జోగారావు అప్పికొండ నూకరాజు,కె కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ అభ్యర్థి విశ్వరూప్ రోడ్ షో



అమలాపురం: ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం, చల్లపల్లి గ్రామాలలో అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పినిపే విశ్వరూప్ రోడ్ షో చేపట్టారు. అలాగే ఈరోజు అమలాపురం టౌన్ 11,13,14 వార్డులు శ్రీ రాంపురం, మద్దాల వారి పేట, గొల్లగూడెంలో విశ్వరూప్ సతీమణి పినిపే బేబీ మీనాక్షి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఈ ప్రచారాన్ని బూత్ కమిటీ కన్వీనర్లు నాగవరపు వెంకటేశ్వరరావు, సంసాని నాని, మొల్లేటి కనకదుర్గ ఆధ్వర్యంలో మంగళవారం పినిపే బేబీ మీనాక్షి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రతిపక్ష నేత చెల్లుబోయిన శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి మెండు సురేష్ బాబు,కౌన్సిలర్ వాశంశెట్టి సత్యం, మహిళా నేతలు దిట్టకవి అమ్మాజి, రాపాక దేవ దీవెన,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉండ్రు వెంకటేష్, యూత్ సంయుక్త కార్యదర్శి వాశంశెట్టి సుభాష్,మాజీ కౌన్సిలర్లు దంగేటి కొండబాబు, గొవ్వాల రాజేష్, దొమ్మేటి రాము,ఒంట్టెద్దు వెంకన్న నాయుడు ,పంపన పద్మలత,కొల్లేటి దుర్గాభాయ్ ,కముజు రమణ, కుడుపూడి త్రినాద్ యూత్ నల్లా శివాజీ ,బెజవాడ సత్తిబాబు ,పాలమూరి ప్రవీణ్, ఈతకోట శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభించిన డిఎంఆర్ శేఖర్



అమలాపురం: పట్టణంలో జెనసైనికులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అమలాపురం నియోజకవర్గ పార్లీమెంటరీ అభ్యర్థి డిఎంఆర్ శేఖర్ ప్రారంభించారు. పాదచారులు, ప్రయాణికుల సౌకర్యార్థం మంగళవారం ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రం ఎంతో మేలు చేస్తుందని, ఈ చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన జెనసైనికులు డిఎంఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్రే శేషు, అధిక సంఖ్యలో జెన సైనికులు , తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే నా ధ్యేయం

### వైసీపీ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నంః అభివృద్ధే నా ధ్యేయం అని ద్రోణంరాజు అన్నారు. 26వ వార్డు మూడు గుర్రాలు కూడలి నుండి టౌన్ కొత్తరోడ్డు, సీబీఎం హైస్కూల్, పోస్టాఫీస్, మేదరవీధి, పెరికవీధి మీదుగా దుర్గాలమ్మ గుడి వరకు 23వ వార్డు రంగిరీజువీధి, ఏవీఎన్ కాలేజీ డౌన్ తదితర ప్రాంతాలలో దక్షిణ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాసరావు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు నియోజకవర్గం అభివృద్ధే నా ధ్యేయంగా పనిచేశానని ఇప్పుడు మరో అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధే నా ధ్యేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో శాసనసభ్యుడిగా ఎన్నికకాక ముందు పార్టీ పరంగా ఉండడం జరిగింది. ఎప్పుడైతే నన్ను శాసనసభ్యుడిగా ఎన్నుకున్నారో అప్పటి నుంచి నియోజకవర్గంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో ప్రతి ప్రాంతం కూడా అభివృద్ధి చేశానని అన్నారు. ఇప్పుడు కూడా పార్టీలకు అతీతంగా పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోలా గురువులు, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# 33వ వార్డులో వైసీపీ ప్రచార జోరు



విశాఖపట్నంః వైఎస్సార్ సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి కె.కె.రాజు ఎన్నికల ప్రచారం బుధవారం 33వ వార్డులో హోరెత్తింది. స్థానిక నేతలు, పార్టీ అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో వెంటరాగా వార్డులోని తాటిచెట్లపాలెం, సంతోషిమాత గుడి లైన్, 80 ఫీట్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రచారం కొనసాగింది.

ఈ ప్రచారంలో టీడీపీ పాలనను ఎండగట్టారు. పార్టీ మేనిఫెస్టో నవరత్నాలను ప్రజలకు వివరించారు. జగనన్న పాలనలో కుల మత తర తమ భేదాల్లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. ఈ దోపిడీ పాలనకు చరమగీతం పలికి ఈ నెల 11న జరిగే సాధారణ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ ప్రచారంలో వార్డు అధ్యక్షుడు దుప్పలపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీను, స్థానిక నేతలు ఆళ్ల శ్రీను, గంగా మహేష్, సుభాషిణి, రాణి, కుమార్, పద్మశేఖర్, తులసీరావు, బోర రవికుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల నియోజకవర్గంలో అల్లుభానుమతి ముందంజ

## కప్పు,సాసర్ గుర్తుతో జోరుగా ప్రచారం


అల్లు భానుమతి

మాడుగుల: నియోజకవర్గంలో మాజీశాసన సభ్యురాలు, అల్లు భానుమతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా కప్పు-సాసర్ గుర్తుపై పోటీ చేస్తున్నారు. స్థానికురాలిగా, అందరితో ఉన్న సత్సంబంధాలతో ఎన్నికల ప్రచారంలో ముందున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న అల్లు భానుమతి కప్పు-సాసర్ గుర్తును

ప్రజల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

ఉన్నత విద్యావంతురాలైన అల్లు భానుమతి ఎంఏ, ఎంఇడి చదివారు. ఈమె పుట్టినిల్లు, మెట్టినిల్లు సైతం మాడుగుల నియోజకవర్గమే. స్వర్గీయ ఎన్.టి రామారావు ఆహ్వానంతో రాజకీయాలలో ప్రవేశించిన శ్రీమని భానుమతి శాసన సభ్యురాలిగా, జిల్లా కేంద్రసహకార బ్యాంక్ అద్యక్షురాలిగా, ఉత్తరాంధ్ర జిల్లాల మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్గా అనేక పదవులు ద్వారా ఎంతో సేవ చేసారు.

నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయడానికి నియోజకవర్గం ప్రజల కోరిక మేరకు కప్పు-సాసరు గుర్తు పై శ్రీమతి అల్లు భానుమతి పోటీచేస్తున్నారు. ఇప్పటికే అన్ని మండలాలలోని గ్రామాలలో ప్రజలను స్వయంగా కలుస్తూ అందరిని ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

పదువలు వరించాయి.... అవార్డులు మురిసాయి.... : అల్లు భానుమతి ఎమ్మెల్యేగా 1985-1989 వరకు సేవలు అందించారు. ఐదు జిల్లాలకు మహిళాశిశు సంక్షేమ ప్రాంతీయ చైర్మన్గా 1983-85 వరకు పనిచేశారు. 1995-2003 వరకు జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్పర్సన్ గా సేవలు అందించారు. ఏపి లెజిస్లేటివ్ అసెంబ్లీలో పేనల్ స్పీకర్గా, పబ్లిక్ అకౌంట్స్ కమిటి సభ్యురాలిగా సేవలు అందించారు. 1999లో జపాన్ లోని టోక్యో నగరంలో జరిగిన ద ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్ మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ కోపరేషన్ ఇన్ ఏషియాలో నెల రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 22 దేశాలకు చెందిన మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. డిసిసి బ్యాంక్ చైర్మన్ హెూదాలో ఈ కార్యక్రమంలో అల్లుభానుమతి పాల్గొనడం జరిగింది.

1995-2003 కాలంలో భారత రాష్ట్రపతి నుంచి అవార్డును అందుకున్నారు. డిసిసి బ్యాంక్ చైర్పర్సన్ గా స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయడంలో చేసిన కృషికిగాను ఈ అవార్డు అందుకున్నారు.

వెన్నుదన్నుగా నిలుస్తున్న యువత...

: తన మనుమడు యర్రా రఘురాజుతో ఏర్పాటైన యువ బృందం అల్లుభానుమతి విజయానికి నిరంతరం కృషిచేస్తున్నారు. ప్రతీ ఓటరును చేరుకుంటూ అల్లుభానుమతి గారిని మరో పర్యాయం శాసన సభకు పంపాలని కోరుతున్నారు. మహిళలు, గ్రామీణుల నుంచి దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. తమకు సుపరిచితులు, సేవానిరతి కలిగిన అల్లుభానుమతిని తప్పనిసరిగా గెలిపిస్తామని స్వచ్ఛందంగా గ్రామస్తులు సంఘీభావాలు ప్రకటిస్తున్నారు.

సేవలతో చేరువ... : గత కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఆమె ఎప్పుడూ చేరువగానే ఉన్నారు. గ్రామాలు, మండలాలలో విస్తృతంగా ఉచిత వైద్య శిభిరాలను నిర్వహించి పేదలకు ప్రత్యక్షంగా సేవచేస్తున్నారు. మహిళలు స్వయంకృషితో అభివృద్ధి చెందాలనే సిద్ధాంతంతో మహిళల వికాసానికి ఎన్నో విధాలుగా తోడ్పాటును అందించారు. పేదల అభ్యున్నతికి కాంక్షిస్తూ దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలను తన స్వస్థలమైన మాడుగుల నియోజకవర్గం పరిధిలో విస్తృతంగా నిర్వహిస్తున్నారు.

జోరుగా ప్రచారం... : అల్లుభానుమతి తనకున్న విస్తృత పరిచయాలతో జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. ప్రతీ మండలంలోని గ్రామాలలో భారీగా ప్రచారం చేస్తున్నారు. తనదైన శైలిలో ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. తన అపార అనుభవం, ప్రతీ గ్రామంలో తనకున్న అభిమానులు, పరిచయస్తులు సహకారంతో విస్తృత స్థాయిలో ప్రచారం సాగిస్తున్నారు. అట్లు భానుమతి మంచితనం, గతంలో చేసిన పదవులు, జరిపిన అభివృద్ధితో ఆమె మంచి పేరు సంపాదించారు. ప్రస్తుతం ఆమె మంచితనం, హుందాతనం, నిరాండంబరత వంటి లక్షణాలు ప్రజల్లో ఆమె పట్ల ఆదరణకు కారణమవుతున్నాయి. మండలంపై అపార అనుభవం, పరిచయాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ తన గుర్తును ప్రజలలోనికి తీసుకువెళు తున్నారు. సేవానిరతి కలిగిన అల్లుభానుమతిని తప్పనిసరిగా అసెంబ్లీకి పంపాలను మహిళలు పెద్దెత్తున కదలి వస్తున్నారు.

ప్రత్యర్థులను విమర్శించకుండా, కేవలం నియోజకవర్గ ప్రజలకు తాను ఏ విధంగా సహాయపడతాను, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే అంశాలను, తన ఆలోచనలను మాత్రమే ప్రచారం చేస్తున్నారు. ఆదర్శవంతమైన, ఉ న్నతమైన విలువలతో కూడిన వ్యక్తిత్వంతో శ్రీమతి అల్లుభానుమని ప్రచారం జరుపుతూ నేటి తరం రాజకీయనాయకులకే ఆదర్శంగా నిలుస్తున్నారు.

అనుభవం...మంచితనం.... : మాడుగుల మండలంలో శ్రీమతి అల్లుభానుమతి గారికి ఉన్న మంచి పరిచయాలు, తాను సేవలు అందించిన విధానం గుర్తుంచుకున్న ప్రజల ఆదరాభిమానాలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. అనుభవశీలి, విద్యావంతురాలు, సేవానిరతి కలిగిన అల్లుభానుమతి నాయకత్వంతో మాడుగుల నియోజకవర్గం మరింత ప్రగతి సాధిస్తుందని ప్రజలు విశ్వశిస్తున్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ



అనకాపల్లి : ఈ నెల 11 వ తేదీన జరిగే సర్వత్ర ఎన్నికల్లో మీ ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వైస్ ఎస్ జగన్మోహనరెడ్డికి ఒక్క అవకాశం కల్పించాలని అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు దాడి రత్నాకర్ అసెంబ్లీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ సతీమణి శ్రీమతి హిమగౌరి ఓటర్లను అభ్యర్థించారు. పట్టణంలోని చినరాజు పేట ప్రాంతం 10 వ వార్డు పరిధిలో మంగళవారం వైసీపీ ఇంటింటికి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. చిన్నవీధిలోలోని రామాలయంలో సీతారాముల వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి మీ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన డాక్టర్ సత్యవతిని గుడివాడ అమర్నాథ్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. జగన్ సీఎం అయితే కలిగే ప్రయోజనాలను కరపత్రాల ద్వారా అందరికి వివరించారు. నవరత్నాలను తెలిపే క్యాలెండర్లను పంపిణీ చేశారు. ప్రచారానికి విచ్చేసిన వారికి డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. అలాగే పలుచోట్ల మహిళలు హారతులు పట్టారు. అలాగే ప్రచారంలో భాగంగా కడిమిశెట్టి సతీష్, పబ్బర్తి వెంకటరాజు, గ్రంధి రాంజీ తదితరులు వైసీపీలో చేరారు. వీరికి రత్నాకర్ గారు కండువాలువేసి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ శఠగోపం శ్యామల, కొత్తూరు రమణబాబు, శఠగోపం క్రాంతికుమార్, రాజాన శ్రీనివాసరావు, మద్దుల వేణు కుమార్, కడిమిశెట్టి నవీన్, నాగులాపల్లి వీర్రాజు, లక్ష్మణ రావు లతోపాటు వైసీపీ పట్టణ ప్రధాన కార్య దర్శి సూరిశెట్టి రమణ అప్పారావు, మాజీ కౌన్సిలర్ బొడ్డేడ అప్పారావు, లట్టల మురళి, పలకా రవి, మహిళలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనజాగృతి పార్టీని గెలపించండి



అనకాపల్లి : నవ సమాజ నిర్మాణం కోసం రానున్న ఎన్నికలలో జనజాగృతి పార్టీని గెలిపించాలని, ఆ పార్టీ పార్ల మెంట్ అసెంబ్లీ అభ్యర్థులు నాగబోయిన నాగేశ్వరరావు, కాశీబట్ల బ్రహ్మస్వరూపులు అన్నారు. స్దానిక గవరపాలెం పిఎస్ఎన్ ఫంక్షన్ హాలులో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్ధికి ఉచితమైన న్యాయ మైన విద్య వికలాంగులకు ప్రతీ జిల్లా కేంద్రంలో కళాశాల స్ధాయివరకు గురుకుల విద్య, ప్రతీ మండల కేంద్రంలో ఏరియా ఆసుపత్రి నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కుటీర పరిశ్రమలు స్ధాపించడం వంటి సౌకర్యాలు కల్పిస్తామని, వారు హామీ ఇచ్చారు. ఇంతవరకు పోటీ చేస్తున్న ప్రధాన పార్టీలు ఎన్నికల వాగ్దానాలు ఇవ్వడమే తప్ప వాటిని అమలు చేయకపోవడం వలనే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం ఆడు తుందన్నారు. జనజాగృతి పార్టీని గెలిపిస్తే నియోజవర్గ అభివృద్ధికి తన శక్తి వంతన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

# పెద్దాపురంలో వైయస్ఆర్సీపీ ప్రచారం



పెద్దాపురం : వైయస్ఆర్సీపీ అభ్యర్థి తోటవాణి ఆధ్వర్యంలో స్థానిక 26, 27, 28 వార్డులలో జగన్మోహన్రెడ్డికి ఓటు వేయాలని విస్త్రంగా ప్రచారం చేశారు.

జగన్ ప్రవేశపెట్టిన 'నవరత్నాలు' ప్రతి వారికి అందేవిధంగా కృషి చేయగలమని ఇంటింటా ప్రచారం చేశారు.

ఈ ప్రచారంలో తోటవాణితో పాటు స్థానిక నాయకులు, మాజీ ఛైర్పర్సన్ మాస్టర్ శ్యామల, ముప్పన వీర్రాజు, కనకాల సుబ్రహ్మణ్యం, వార్డు మహిళలు, పార్టీ సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డిజైనర్ స్టూడియో ప్రారంభం

విశాఖపట్నం : విశాఖలో 11 సంవత్సరాల నుంచి ఇంటీరియల్ డిజైనింగ్, ఆర్కిటెక్చిరల్, ల్యాండ్ స్కేపింగ్ రంగంలో అనుభవం కలిగి విశాఖలోనే మొట్టమొదటిసారిగా ఎస్ఆర్ డిజైనర్ పేరుతో స్టూడియో ప్రారంభించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సీఎంఆర్ సంస్థ అధినేత మావూరి వెంకటరమణ, కంకటాల మల్లిక్, సంఘ్వి రంజిత్ జైన్, సురేష్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బీవీఎన్ సునీత మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో, సరికొత్త ఆలోచనలతో తయారుచేయడం మా ప్రత్యేకత అని అన్నారు.

## చంద్రన్న బీమా అందజేత

రోలుగుంట : కొవ్వూరు గ్రామానికి చెందిన మంత్రి అప్పారావు అనే వ్యక్తి మృతి చెందగా మృతుని కుటుంబానికి మంజూరైన చంద్రన్న బీమా సొమ్మును ఆ గ్రామ మాజీ సర్పంచ్ కోలుబిల్లి ఈశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. సొమ్ము రూ.30వేలను అప్పారావు భార్య రామలక్ష్మికి అందజేశారు.

# కూండ్రం పర్యటనలో అమర్కు నీరాజనాలు



అనకాపల్లి: .ఈనెల 11 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన రెండు ఓట్లు వైసీపీ పార్టీ గుర్తు ఫ్యాన్పై వేసి, ఎమ్మెల్యే అభ్యర్దిగా తనను, ఎంపీ అభ్యర్దిగా డాక్టర్ సత్యవతిని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కూండ్రం ప్రజలను అమర్ కోరారు.

రాజన్న రాజ్యం జగన్తోనే సాధ్యమని పేర్కొన్నారు. జగన్ సిఎం అయితే ప్రతీ పేదవాడి కష్టాలు తీరుతాయన్నారు. గ్రామంలో అమర్ పర్యటనకు ప్రజలనుంచి విశేష స్పందన లభించింది. అడుగడుగున స్దానికులు నీరాజనం పలికారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గొర్లి సూరిబాబు, ఎలమంచిలి రమణ, ఎలమంచిలి లక్ష్మణరావు, శానాపతి పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ను స్వేచ్ఛగా వినియోగించేలా చూడాలి

## వైసిపి అభ్యర్ధి ఉమాశంకరగణేష్



నర్సీపట్నం : పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం ప్రభుత్వ ఉద్యోగి పూర్తి స్వేచ్ఛతో ఓటు వినియోగించేలా చూడాలని నర్సీపట్నం వైసిపి అభ్యర్ధి పెట్ల ఉమాశంకరగణేష్ మంగళవారం నర్సీపట్నం రిటర్నింగ్ అధికారి ఆర్.గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటు విధానం రహస్య పద్దతిలో జరగాలన్నారు. బ్యాలెట్ పేపర్ ఇచ్చిన తక్షణమే ఓటు వినియోగించే విధంగా చూడాలన్నారు. ఆ సమయంలో సిసి కెమెరాలు కూడా అందుబాటులో తేవాలని, ఎటువంటి అవకతవకలు తావు లేకుండా, ఎటువంటి ప్రోద్భలం ప్రభుత్వ ఉద్యోగిపై జరగకుండా ఉండాలని కోరారు. అదే విధంగా మున్సిపాలిటీలో ఎన్నికల నిబంధనలకు విరుద్దంగా పింఛన్లను కౌన్సిలర్ పంపిణీ చేస్తున్నారని, దీనిపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇటువంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, న్యాయవాది బుల్లిదొర, నాయకులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి ఉత్సవాన్ని

# విజయవంతం చేయండి



అనకాపల్లి : నూకాంబిక అమ్మవారి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని, ఆలయ ఈవో సుజాత అన్నారు. 3 న అమ్మవారి జాతర, 4న కొత్త అమావాస్య, 5న ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసామన్నారు. ఇందుకు అవసరమైన పనుల్లో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. చలువ పందిళ్లను ఏర్పాటు చేసారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. క్యూలైన్లను ఏర్పాటు చేసారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపి ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరిగింది



కంచరపాలెం: రాష్ట్రంలో టీడీపి ప్రభుత్వం హయంలోనే అబివృద్ధి జరిగిందని టిడిపి ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాస్ రావు పెర్కొన్నారు. ఈమేరకు టిడిపి 41వ వార్డు మాజీ కార్పొరెటర్ పెంటకోట వీర లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వార్డు పరిధి జోతినగర్ తదతర ప్రాంతల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కార్యక్రమంలో టిడిపి ఎంపి అభ్యర్థి భరత్ , టిడిపి ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాస్ రావు పాల్గున్నారు . ఈసందర్బంగా ఎంపి అభ్యర్థి భరత్ మాట్లడుతూ రాష్ట్రంలో 80 వేల కోట్ల వ్యయంతో 30 లక్షల ఇళ్లు నిర్మించడమే చంద్రబాబు లక్ష్యం అన్నారు . టిడిపి ప్రభుత్వం హయంలో విశాఖ పాౖశామికంగా అబివృద్ధి చెందిందని తిరిగి టిడిపి అదికారం లోకి వస్తే విశాఖను పారిశ్రామికంగా మరింత అబివృద్ధి చేస్తామన్నారు .అదేవిదంగా విశాఖకు వాల్తేరుతో కూడిన రేల్వే జోన్ సాధిస్తామన్నారు .

దివంగత నేత ఎం .వి.వి.ఎస్ మూర్తి వారసునిగా ప్రజలముందికి వచ్చానని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు . ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాస్ రావు మాట్లడుతూ టీడీపీ ప్రభుత్వం హయంలో విశాఖపట్నానికి అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందని అన్నారు . ఉత్తర నియోజకవర్గం లో ప్రజలు టీడీపీ కుటుంబ సభ్యులని గత 20 సంవత్సరాల నుండి సరైన నాయకుడు లేరని 1999 ఒక్కసారి టీడీపీ విజయం సాధించిందని లో టీడీపీ మద్దతుతో బీజేపీ అభ్యర్థికి నియోజకవర్గంలో అవకాశం కల్పించడం జరిగిందని అయితే రాష్ట్రాల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండికూడా ఉత్తర నియోజకవర్గం ప్రతి పక్షంలో ఉండిపోయిందని కార్యకర్తలు ఆవేదన చెందేవారన్నారు. ఇప్పుడు పరిస్థితి లేదని ఉత్తర నియోజకవర్గం లో భారీ మెజారిటీ తో టిడిపి అదికారం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ముఖ్యంగా విశాఖ నగరంలో ఉత్తర నియోజకవర్గం ఉత్తమ నియోజకవర్గమని అన్నివర్గాల ప్రజలకు పుట్టినిల్లు లాంటిదని అటువంటి ఉత్తర నియోజకవర్గం లో తనకు రాబోవు ఎన్నికల్లో అవకాశం కల్పించినందుకు టీడీపీ అధిష్టానానికి ఈసందర్బంగా కృతజ్ఞతలు తెలియజేశారు . నియోజక వర్గం ప్రజలకు తాను రక్షణ కవచంలా ఉంటానని భరోసా కల్పించారు . అనంతరం ఊర్వశీ కూడలి వద్ద నున్న సుబ్రహ్మణ్యం స్వామివారి ఆలయంలో కొలువై వున్న సుబ్రహ్మణ్యం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .

కార్యక్రమాన్ని టిడిపి 41 వ వార్డు అద్యక్షుడు పెంటకోట త్రినాద్ పర్యవేక్షించారు . కార్యక్రమంలో కుట్టా కార్తిక్ , తదితరులు పాల్గొన్నారు .

## కె కె రాజు సతీమణి మరియు కుటుంబ సభ్యులు ప్రచారం



ఉత్తర నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేయుచున్న కె కె రాజు గెలిపించాలని వారి సతీమణి కె.సుమ తో పాటు వారి కుటుంబ సభ్యులు సీతమ్మధార బి.ఎస్. లే ఔట్ లో , నార్త్ ఎక్సటెన్షన్ లో ప్రచారం నిర్వహించారు ఈ ప్రాంతంలో గల నివాస ప్రాంతాలకు, కూరగాయలు దుకాణాలు, పకోడీ దుకాణాలు, టీ దుకాణాలు వారిని కలిసి నవరత్నాలు పథకాలు వివరిస్తూ ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైస్సార్ పార్టీ ని గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ అందజేశారు.

# రాజన్నరాజ్యం జగన్‌తోనే సాధ్యం

### వైసీపీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే .కె రాజు



కంచరపాలెం: రాజన్న రాజ్యం వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని రాష్ట్రంలో బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే, సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైన ఉందని వైసీపీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే .కె రాజు పేర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ 40 వ వార్డు సాయినగర్ పరిసర ప్రాంతాలల్లో మంగళ వారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గతంలో తన నియోజకవర్గానికి చేసిన సేవలను భవిష్యత్తులో అభివృద్ధి ఆకాంక్షించే తనకు పార్లమెంట్ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణకు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. గత అయిదేళ్లలో ఎటువంటి అభివృద్ధి జరగక పోయినప్పటికీ కేవలం 10,000 రూపాయలు పసుపు కుంకుమ ప్రకటించి ఆడ పడుచుల ఓట్లు దండుకోవాలని చూస్తూ, ఫీజు రియంబర్స్మెంట్ కూడా విద్యార్థులకు అందకపోవడం సౌజన్యం అన్నారు. రానున్న కాలంలో అందరూ ప్రకటించిన జగనన్న ప్రకటించిన నవరత్నాలు ప్రతి ఇంటికి పురోభివృద్ధి కోసమేనని అన్నారు. కులాలకు మతాలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డి అట్టడుగు వర్గాల బీసీ లకు న్యాయం చేయడం అనే ఉద్దేశంతోటే అత్యధిక శాతం సీట్లు కేటాయించారని అన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే విధంగా ఉన్నాయని అన్నారు. రాజన్న రాజ్యం కావాలంటే జగన్ తప్పకుండా ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ సహకరించి ఒక్క సారి అవకాశం ఇవ్వాలని ఈసందర్భంగా ఆయన కోరారు. అంతకుముందు హుస్సేన్ నగర్ వద్ద నున్న గౌస్ పాక్ నిషాని దర్శించుకున్న ఆయన నిషాని వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ 40 వ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, మైనారిటీ నాయకులు షేక్ .బాబ్జి పెద్ద సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అరిష్టాలు తొలగి శుభాలు జరగాలని

# రాజశ్యామలా అమ్మవారికి ఘనంగా పూజలు

### రాజశ్యామల సహిత శ్రీ యాగం .. నవగ్రహ శాంతి హెూమాలు

### శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



విశాఖపట్నం: విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామలా సహిత శ్రీ యాగం జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి దివ్య ఆశీస్సులతో గత మూడు రోజులుగా విశాఖ శ్రీ శారదాపీఠంలో నిర్వహిస్తున్న రాజశ్యామల సహిత శ్రీ యాగం, నవగ్రహ శాంతి హెూమాలు మంగళవారం పూర్ణాహుతితో దిగ్విజయంగా ముగిసాయి. మంగళవారం పురస్కరించుకొని పీఠప్రాంగణంలో గల శ్రీ వల్లీదేవసేన సహిత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం ఋత్వికులు పూజ్యస్వామివారి సమక్షంలో యజ్ఞసంబంధితమైన క్రతువును ముగించి, పూర్ణాహుతి గావించారు. ముందుగా రాజశ్యామల యాగ గుండంలో పూర్ణాహుతి చేసిన స్వామివారు తరువాత శ్రీ యాగం మరియు నవగ్రహ హెూమాలలో పూర్ణాహుతి గావించారు. గత మూడు రోజులుగా చేసిన కలశారాధన యొక్క మంత్రజలాలను శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారితో పాటు పరివార దేవతలకు



సంప్రోక్షణ గావించారు. ఈ సందర్భముగా పూజ్యస్వామివారు అనుగ్రహభాషణం చేస్తూ ఈ రాజశ్యామలా అమ్మవారి యాగం చాలా విశేషమైనదని, ఈ యాగం ఎంతో నిష్టతో కూడుకున్నదని పూజ్యస్వామివారు అన్నారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా విశాఖ శ్రీ శారదాపీఠంలో అమ్మవారు ప్రతిష్ఠితమై ఉన్నారని అమ్మవారిని దర్శిస్తేనే సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. ఈ సమయంలో యాగం చేయటం వలన దేశ, రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, రాబోయే వికారి నామ సంవత్సరం అందరికీ మంచి జరగాలని సదుద్దేశంతో ఈ యాగాలు నిర్వహించాము అని పూజ్య స్వామివారు తెలిపారు.

ఈ కార్యక్రమాలను పీఠం ఉత్తరపీఠాధిపతి శ్రీ బాలస్వామి ఆధర్యంలో ట్రస్టీ రొబ్బి శ్రీనివాస్, ధర్మాధికారి జి.కామేశ్వరశర్మ మరియు ఆస్థానపండితుడు కృష్ణశర్మ నిర్వహించారు.

పెందుర్తి నియోజకవర్గంలో గల సబ్బవరం మండలం లో ఎళుప్పి మరియు మర్రిపాలెం, బుదిరెడ్లపాలెం ,అయ్యన్నపాలెం గ్రామాలలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ మరియు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు పాల్గొని ఒక్కసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలనీ ప్రజల మద్దతు కోరారు . ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ అద్యక్షుడు తుంపాల అప్పారావు , బీసీ సెల్ జిల్లా అద్యక్షుడు కొటన రాము , సబ్బవరపు నారాయణ మూర్తి మున్నగు వారు పాల్గొన్నారు .



చెక్ బౌన్స్ కేసులో..

# మోహన్‌బాబుకు ఏడాది జైలుశిక్ష

### పూచీకత్తుపై బెయిల్ మంజూరు



హైదరాబాద్: సినీ నటుడు, వైకాపా నేత మోహన్‌బాబుకు హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ కోర్టు ఏడాది జైలుశిక్ష విధించింది. రూ.40 లక్షల చెక్‌బౌన్స్‌కు సంబంధించి 2010లో సినీ దర్శకుడు వైవీఎస్ చౌదరి కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం కేసు విచారణ జరగ్గా, మోహన్‌బాబుకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ కోర్టు తుది తీర్పు వెలువరించింది. ఇందులో ఎ1గా ఉన్న లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్‌కు రూ.10 వేల జరిమానా, ఏ2గా ఉన్న మోహన్‌బాబుకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.41,75,000 చెల్లించాలని ఆదేశించింది. వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో సలీం తెరకెక్కిన సంగతి తెలిసిందే.

ఈ సినిమా చిత్రీకరణ సందర్భంగా రూ.40.50లక్షల చెక్కును మోహన్‌బాబు దర్శకుడికి అందించారు. అయితే, ఆ చెక్ నగదుగా మారకపోవడంతో వైవీఎస్ చౌదరి 2010లో కోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి విచారణ జరుగుతుండగా, దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత మంగళవారం తుది తీర్పు వెలువడింది. ఒక వేళ మోహన్‌బాబు రూ.41.75లక్షలు చెల్లించకపోతే జైలు శిక్షను మరో మూడు నెలలు పొడిగించాలని న్యాయమూర్తి ఆదేశించారు ఈ కేసుకు సంబంధించి మోహన్‌బాబు బెయిల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. రూ.40.లక్షలు చెల్లించేందుకు సమ్మతి తెలపడంతో న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు. అయితే ఈ సొమ్మును చెల్లించేందుకు మోహన్‌బాబు 30 రోజుల గడువు కోరారు. దర్శకుడు వైవీఎస్ చౌదరి తనపై కావాలనే చెక్ బౌన్స్ కేసు వేశారని అంటున్నారు ప్రముఖ నటుడు, వైకాపా నేత మోహన్‌బాబు. చెక్ బౌన్స్ కేసులో హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ న్యాయస్థానం ఏడాది పాటు మోహన్‌బాబుకు జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బెయిల్ కూడా మంజూరైంది. అయితే ఈ కేసుకు సంబంధించి మోహన్‌బాబు ఓ ప్రెస్‌నోట్‌ను విడుదల చేశారు. 2009లో సలీమ్ సినిమా చేస్తున్న సమయంలో ఆ సినిమాకు కావాల్సిన మొత్తం పారితోషికాన్ని దర్శకుడు వైవీఎస్ చౌదరికి చెల్లించేశాం.

మా బ్యానర్‌లోనే మరో సినిమా చేయడానికిగానూ ఆయనకు రూ.40 లక్షల చెక్ ఇచ్చాం. సలీమ్ అనుకున్న స్థాయిలో విజయం సాధించకపోవడంతో చౌదరితో చేయాల్సిన మరో సినిమాను వద్దనుకున్నాం. ఆ చెక్‌ను బ్యాంక్‌లో వేయొద్దని కూడా చెప్పాం. అయినా కూడా కావాలనే చెక్‌ను బ్యాంక్‌లో వేసి బౌన్స్ చేశారు. నాపై చెక్ బౌన్స్ కేసు పెట్టి కోర్టును తప్పుదోవ పట్టించారు. ఈ తీర్పుని సెషన్స్ కోర్టులో ఛాలెంజ్ చేస్తున్నాం.



కార్మికుల మద్దతు కోరుతూ విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టి అభ్యర్ది శ్రీభరత్ హిందుస్థాన్ షిప్‌యార్డ్ గేట్ వద్ద ప్రచారం నిర్వహించారు.. విశాఖ పశ్చిమ ఎమ్మేల్యే గణబాబుతో కలిసి కార్మికులను కలుసుకున్న శ్రీభరత్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన హిందుస్తాన్ షిప్‌యార్డ్ పూర్వ వైభవానికి అందరని కలిసి పనిచేస్తానన్నారు.. విశాఖను అంతర్జాతియ చిత్రపటంలో నిలిపిన ఘనత షిప్‌యార్డ్ కు దక్కుతుందని ఈ సందర్భంగా శ్రీభరత్ తెలిపారు.

## పోలింగ్ స్టేషన్ల వారీగా ఇ.వి.ఎం.ల కేటాయింపు



విశాఖపట్నం: ఈ నెల 11న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఇ.వి. ఎం.ల కేటా యింపు రెండవ విడత ర్యాండమైజేషన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో మంగళవారం కలక్టరేట్లో జరిగింది. మొదటి విడత ర్యాండమైజేషన్లో నియోజక వర్గాల వారీగా ఇ.వి.ఎం.లను ఇప్పటికే కేటాయించడం జరిగింది. అయితే పోలింగ్ స్టేషన్ల వారీగా ఇ.వి.ఎం.ల కేటాయింపు ర్యాండమైజేషన్ నేడు జరిగింది. ఆగ్జిలరీ కేంద్రాలు లేని పోలింగ్ స్టేషన్లకు ఇ.వి.ఎం.ల కేటాయింపు జరిగింది.

అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని పెందుర్తి శాసన సభా నియోజక వర్గం మినహా ఆ పి.సి.లోని మిగిలిన అన్ని పోలింగ్ కేంద్రాలకు ఇ.వి.ఎం.లను కేటాయించడం జరిగింది. అదే విధంగా విశాఖ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని విశాఖ ఉత్తరం మరియు ఎస్.కోట నియోజక వర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు ఇ.వి.ఎం.లను కేటాయించడం జరిగింది. కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిరుగులేని భారత్..



దుబాయ్: టెస్ట్‌ల్లో తమకు తిరుగులేదని భారత్ మరోమారు నిరూపించింది. స్వదేశం, విదేశమన్న తేడా లేకుండా వరుస విజయాలతో దూసుకెళుతున్న టీమ్ఇండియా టెస్ట్ చాంపియన్‌షిప్‌ను ముచ్చటగా మూడోసారి నిలబెట్టుకుంది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ గతేడాది ఆఖర్లో ఆస్ట్రేలియా గడ్డపై తొలి టెస్ట్ సిరీస్‌ను అందుకుని కోహ్లీసేన కొత్త చరిత్ర లిఖించిన సంగతి తెలిసిందే. ఐసీసీ నిర్దేశించిన కటాఫ్ తేది ఏప్రిల్ 1 నాటికి 116 పాయింట్లతో నంబర్‌వన్ ర్యాంక్‌లో ఉన్న భారత్ టెస్ట్ చాంపియన్‌షిప్ గదను నిలబెట్టుకోవడంతో పాటు రూ.6.92 కోట్ల ప్రైజ్‌మనీని సొంతం చేసుకుంది.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com